కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ గురువారం 19 డిసెంబర్ 2024
సంపుటి: 14, సంచిక: 260 పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

### ఈనెల 28న చర్లపల్లి

## రైల్వే టెర్మినల్ ప్రారంభం

**ప్రారంభోత్సవానికి కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో కలసి కిషన్ రెడ్డి రాక**



**హైదరాబాద్ డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** ఆధునీకరించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను ఈనెల 28న రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, మరో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించనున్నారు. దీంతో ఇది మహానగరం సిగలో మరో మణిహారం కానుంది. అత్యంత ..మిగతా 2లో

### ఇప్పటికీ స్పృహలోకి రాని శ్రీతేజ

**కిమ్స్‌కు వెళ్లిన అల్లు అరవింద్**


2

# సమస్యల పరిష్కారానికే భూ భారతి

- వివాదాల పరిశీలనకు కొత్తగా ట్రిబ్యునల్ ఏర్పాటు
- ధరణి సమస్యలకు చెక్ పెట్టే విధంగా మార్పులు
- అన్ని వర్గాలతో చర్చలు సలహాలతో కొత్త చట్టం
- గ్రామానికో రెవెన్యూ అధికారి నియామకం
- అసెంబ్లీలో కొత్త రెవెన్యూ చట్టం తెచ్చిన ప్రభుత్వం

**హైదరాబాద్ డిసెంబర్ 18(నిఘా న్యూస్):** ధరణిలో జరిగిన అవతవకలను అరికట్టి, రైతులకు న్యాయం చేయాలన్న సంకల్పంతోనే భూ భారతిని తీసుకుని వస్తున్నామని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి తెలిపారు. భేషజాలకు పోయి 'ధరణి'ని మార్చడం లేదని,ప్రజాసమస్యల పరిష్కారానికే ఆ పోర్టల్‌ను రద్దు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన పోర్టల్ వల్ల 4 నెలలు రిజిస్ట్రేషన్లు జరగలేదన్నారు. శాసనసభలో 'భూభారతి' బిల్లును పొంగులేటి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ధరణితో అనేక మంది ఇబ్బందులు పడిన మాట వాస్తవం. ఆ పోర్టల్‌ను బంగాళాఖాతంలో వేస్తామని హామీ ఇచ్చాం. ఇప్పుడు వేస్తున్నాం. ధరణి స్థానంలో భూభారతిని తీసుకొస్తున్నాం. భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు లిఖితపూర్వకంగా సూచించిన అంశాలను పొందుపరిచాం. ముసాయిదా బిల్లును 40 రోజులు వెబ్‌సైట్‌లో ఉంచాం. ఎమ్మెల్యేలు, మేధావులు ఇచ్చిన అంశాలను డ్రాఫ్ట్‌లో పెట్టాం. రాష్ట్రంలోని 33 కలెక్టరేట్లలో ఒకరోజు చర్చ కూడా నిర్వహించాం. 18 రాష్ట్రాల్లో ఆర్‌ఓఆర్ చట్టాలను పరిశీలించి భూభారతి తీసుకొచ్చాం. ప్రతి గ్రామానికి ఓ రెవెన్యూ అధికారిని నియమిస్తాం. భూ వివాదాలపై అప్పీలుకు ..మిగతా 2లో



### ఆదానీ సంస్థలలో...

# మోడీ స్లీపింగ్ పార్ట్‌నరా!

**ఆదానీ కోసం దేశ ప్రతిష్టను తాకట్టు పెడుతున్న ప్రధాని**

- మోడీ ముసుగుతో ఆదాని అవినీతి రాజ్యం
- అవినీతిపై చర్యకు ప్రధాని వెనకడుగు
- ఆదానీ అవినీతిపై జెపిసి వేయాల్సిందే
- అవసరమైతే రాష్ట్రపతి భవన్ ముందూ ధర్నా
- కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజ్‌భవన్ ముందు ధర్నాలో సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు టీపీసీసీ చీఫ్



**హైదరాబాద్ డిసెంబర్ 18(నిఘా న్యూస్):** భారత వ్యాపార వ్యవస్థలు అవినీతిలో కూరుకు పోయాయని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. వ్యాపారాలు చేయాలంటే లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ 75 ఏళ్లుగా దేశ ప్రతిష్ఠను పెంపొందించిందని చెప్పారు. అదానీ, ప్రధాని కలిసి దేశం పరువు తీశారని ఆరోపించారు. ప్రపంచ దేశాల ముందు భారత్ పరువును తాకట్టుపెట్టారని ఆక్షేపించారు. ఆదానీని ప్రధాని వెనకేసుకుని వచ్చినా, అమెరికా మాత్రం వదలదని హెచ్చరించారు. ఆదానీపై చర్యలకు ఢిల్లీలో కూడా ధర్నాకు వెనకాడబోమని సిఎం రేవంత్ హెచ్చరించారు. మణిపూర్ అల్లర్లు, అదానీపై వచ్చిన ఆర్థిక అవకతవకల ఆరోపణల అంశంలో కేంద్రం వైఖరికి నిరసనగా తెలంగాణ కాంగ్రెస్ నేతలు 'చలో రాజ్‌భవన్' చేపట్టారు. ఈ సందర్భంగా రాజ్‌భవన్ సమీపంలో సీఎం బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. అదానీ సంస్థలు అమెరికాలో లంచాలు ఇవ్వజూపాయి. చట్టప్రకారం ..మిగతా 2లో



## లగచర్ల నిందితులకు బెయిల్

**మూడు నెలల పాటు**

**ప్రతి బుధవారం పోలీసుల విచారణకు హాజరవ్వాలి**

**హైదరాబాద్ డిసెంబర్ 18(నిఘా న్యూస్):** లగచర్లలో అధికారులపై దాడి కేసులో నిందితులందరికీ నాంపల్లి ప్రత్యేక న్యాయస్థానం బెయిల్‌ను మంజూరు చేసింది. పట్నం నరేందర్ రెడ్డితో పాటు సురేష్, మిగతా నిందితులు అందరికీ బెయిల్ మంజూరు చేస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. పట్నం నరేందర్ రెడ్డి రెండు 50 వేల ష్యూరిటీలు, మిగతా వారు 20 వేల పూచీకత్తు సమర్పించాలని కోర్టు ఆదేశించింది. మూడు నెలల పాటు ప్రతి బుధవారం పోలీసుల ముందు విచారణ హాజరు కావాలని పట్నం నరేందర్ రెడ్డికి ఆదేశాలు జారీ చేసింది. వికారాబాద్ జిల్లా లగచర్లలో ఫార్మా కంపెనీ స్థాపనపై ప్రజాభిప్రాయ సేకరణ కోసం వెళ్లిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర రెవెన్యూ అధికారులపై స్థానికుల దాడి జరిగింది. ఈ దాడిలో అధికారులు ప్రయాణిస్తున్న వాహనాలను రాళ్లతో ధ్వంసం చేశారు. ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన అధికారులపై దాడి జరగడంతో రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపింది. కాంగ్రెస్ పార్టీ ఈ ఘటన వెనుక బీఆర్ఎస్ పార్టీ హస్తం ఉందని ఆరోపించింది. స్థానికులను రెచ్చగొట్టి అధికారులపై దాడి చేయించారని కాంగ్రెస్ విమర్శలు చేసింది. బీఆర్ఎస్ నేతల ఆదేశాల మేరకు కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తన అనుచరుడు భోగమోని సురేష్‌తో కలిసి ఈ దాడి ప్లాన్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు.



### పెనుగొండకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు

**దేశ వ్యాప్తంగా 21 భాషలకు**

**కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాలు**

2



### అమిత్ షా వ్యాఖ్యలపై

# కాంగ్రెస్ నిరసన

**కేంద్ర మంత్రి అమిత్ షా క్షమాపణలు చెప్పాల్సిందే**


**పార్లమెంటు ఆవరణలో అంబేద్కర్ చిత్రపటాలతో ధర్నా**

**న్యూఢిల్లీ డిసెంబర్ 18(నిఘా న్యూస్):** కేంద్ర హోం మంత్రి అమిత్‌షా క్షమాపణలు చెప్పాలంటూ ప్రతిపక్ష కూటమి ఇండియా బ్లాక్ బుధవారం పార్లమెంట్ ఆవరణలో నిరసన చేపట్టింది. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక సహా పలువురు ఎంపిలు ఈ నిరసనలో పాల్గొన్నారు. అంబేద్కర్ చిత్రపటాలతో చేబూని, జై భీమ్, అమిత్‌షా క్షమాపణలు చెప్పాల్సిందే అంటూ నినాదాలు చేశారు. కాంగ్రెస్, వామపక్షాలతో పాటు ఆర్‌జెడి, డిఎంకె, ఆప్ పార్టీలు ఆందోళన చేపట్టాయి. మనుస్మృతిని విశ్వసించే వారు అంబేద్కర్‌తో విభేదిస్తారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే కూడా అమిత్‌షాపై విరుచుకుపడ్డారు. హోం మంత్రి బాబాసాహెబ్‌ను అవమానించడం ద్వారా బిజెపి-ఆర్‌ఎస్‌ఎస్ జాతీయ పతాకానికి వ్యతిరేకమని, వారి పూర్వీకులు ఆశోక చక్రాన్ని వ్యతిరేకించారని మరోసారి రుజువైంది. భారత ..మిగతా 2లో

## అంబేడ్కర్‌ను అమిత్ షా అవమానించలేదు



- అంబేడ్కర్‌ను అవమానించిందే కాంగ్రెస్
- అమిత్‌షాపై కాంగ్రెస్ విమర్శలు దారుణం
- ఎక్స్ వేదికగా మండిపడ్డ ప్రధాని మోడీ


2

### జేపీసీ సభ్యురాలిగా...

## కాంగ్రెస్ నుంచి ప్రియాంక

**జమిలి బిల్లుపై అధ్యయనానికి 31 మందితో కమిటీ**



**న్యూఢిల్లీ డిసెంబర్ 18(నిఘా న్యూస్):** జమిలి ఎన్నికల బిల్లులను సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపేందుకు ప్రభుత్వం సిద్ధమైన వేళ జేపీసీలో తమ తరఫు నుంచి ప్రాతినిధ్యం వహించే సభ్యుల పేర్లను పార్టీలు ఖరారు చేస్తున్నాయి. కాంగ్రెస్ నుంచి ఆ పార్టీ నాయకురాలు ప్రియాంక గాంధీ పేరును ప్రతిపాదించినట్లుగా సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ప్రియాంకతో పాటు మనీష్ తివారీ, సుఖ్‌దేవ్ భగత్, రణదీప్ సూర్జేవాలా పేర్లను కాంగ్రెస్ పార్టీ ఖరారు చేసినట్లు సమాచారం. బీజేపీ నుంచి ఎంపీలు రవిశంకర్ ప్రసాద్, నిశికాంత్ దుబే ..మిగతా 2లో



### సముద్రంలో ఫెర్రీని ఢీ కొట్టిన

## స్పీడ్ బోటు

**ప్రమాద సమయంలో పడవలో**

**66 మంది ప్రయాణికులు**

**21 మందిని రక్షించిన కోస్ట్‌గార్డ్ సిబ్బంది**

**ముంబై డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** దేశ ఆర్థిక రాజధాని ముంబైలోని గేట్‌వే ఆఫ్ ఇండియా సమీపంలోని సముద్రంలో ప్రయాణికులతో నిండిన పడవ బోల్తా పడిరది. ఈ ఘటనలో బోటులో ఉన్న ప్రయాణికులంతా నీటిలో మునిగి పోయారు. సమాచారం అందుకున్న ..మిగతా 2లో

### ప్రతి మనిషికి

## 55 లీటర్ల నీరు

**జల్ జీవన్ మిషన్ అమలుపై**

**రాష్ట్ర స్థాయి వర్క్ షాప్**

**హాజరైన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**



**అమరావతి డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** జల్ జీవన్ మిషన్ అమలుపై రాష్ట్ర స్థాయి వర్క్ షాప్‌ను ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి పంపు, వాటి ద్వారా నాణ్యమైన ..మిగతా 2లో

# 10 వేల కోట్లు దోచుకున్న దొంగ హరీష్ రావు

**ఆధారాలున్నాయి నిరూపిస్తామన్న మంత్రి కోమటిరెడ్డి**

- అసెంబ్లీకి తాగి వస్తున్న ఎమ్మెల్యేలు
- అసెంబ్లీ గేటు ముందు డ్రంక్ అండ్ డ్రైవ్ పెట్టండి
- కోమటిరెడ్డి కమిషన్ల లిస్టు చదవమంటే చదువుతాను అన్న హరీష్ రావు



**హైదరాబాద్ డిసెంబర్ 18(నిఘా న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి రోడ్ల మీద చేస్తున్న సర్కస్ ఫీట్లు చూస్తే ఊసరవెల్లి కూడా సిగ్గు పడుతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడారు. మొదటి రోజు శాసనసభకు అదానీ, రేవంత్ అక్రమ సంబంధం మీద నిరసనగా టీషర్ట్స్ వేసుకొని వస్తే అడ్డుకున్నారు. తమను సభా ప్రాంగణంలోకి కూడా అడుగు పెట్టనివ్వలేదు. ఈ రోజు రాజ్ భవన్ వద్ద అదానీ అవినీతి గురించి మాట్లాడినట్లు రేవంత్ సర్కస్ చేసిండు. అక్కడికి వెళ్లి కూడా ..మిగతా 2లో


# రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

## రామంతపూర్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు ఎండి.రఫిక్



**రామంతాపూర్, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్, కెసిఆర్ నగర్ బాలకృష్ణ నగర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కాలనీలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉండడం వలన కాలనీవాసులు కొన్ని సంవత్సరాల నుంచి పడుతున్న బాధలను కాలనీవాసులు ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. స్పందించిన ముఖ్యమంత్రి ఉప్పల్ నియోజకవర్గం రామంతపూర్ డివిజన్ కు 71 లక్షల వ్యయంతో డ్రైనేజీ లైను మంజూరు చేయించడం జరిగింది. బుధవారం బాలకృష్ణ నగర్ కాలనీ వాసులతో కలిసి ఎండి రఫిక్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాదాభిషేకం చేసి మిఠాయిలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తవిడబోయిన గిరిబాబు, మల్లికార్జున దేవస్థానం చైర్మన్ నామ్ రాజిరెడ్డి, ఉపేందర్ రెడ్డి, రామంతపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సందీప్, భాస్కర్, పబ్బో జి బిక్షపతి చారి, వేణుగోపాల చారి, అధ్యక్షులు రుక్కయ్య యాదవ్, నరసింహ యాదవ్, సైదులు యాదవ్, శాంతి సోమేష్, నాగరాజు, చెక్క నాగ మల్లయ్య, లక్ష్మణ్, రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు సంధ్యారాణి, కాంగ్రెస్ గాయత్రి, మెంగా శోభ, అంబిక, అంబేద్కర్ సేవా సంఘం ముత్యాల జంగయ్య, రామంతాపూర్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ముత్యాల బాబు, చీమ కళ్ళ జంగయ్య, అధ్యక్షులు యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి తోట శంకర్, ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మొహమ్మద్ షకిల్, ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి స్వామి, రామంతపూర్ డివిజన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్, శాగ శ్రీధర్, చింటూ, కాశమల్ల శంకర్, నాగ మల్లయ్య, ఖాసీం గౌడ్,వజీర్ బాబా, మహమ్మద్, మతిన్ విజయ్, మహ్మద్ షఫీ, సూరి, మధు, సాయి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రెయిన్ స్ట్రోక్ తో చికిత్స పొందుతున్న వ్యక్తికి 50 వేల సాయం



**గోకవరం, డిశంబర్ 18 (నిఘా న్యూస్):** గోకవరం గ్రామంలో సంజీవనగర్ కాలనీకి చెందిన దళితుడు చిప్పాల మణికంఠ కు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి పరిస్థితి విషమంగా మారింది. సోమవారం స్థానిక సీఎండీ కార్యాలయం వద్దకు ఆయనను కుటుంబ సభ్యులు తీసుకు వచ్చి విశ్వహిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావును కలిసి అయన పరిస్థితిని వివరించారు. వెంటనే చలించి పోయిన కంబాల శ్రీనివాసరావు మానవతా దృక్పథంతో స్పందించి వెంటనే కారులో అతనిని తరలించి ఆసుపత్రిలో అడ్మిన్ చేయించామని 10 వేలు రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. మణికంఠ ను అయన భార్య ప్రశాంతి, రాజు న్యూరో హాస్పటల్లో అడ్మిన్ చేయించారు. అనంతరం ఆసుపత్రిలోని పరిస్థితి విషమంగా ఉండటంతో కుటుంబ రామసేన ఉపాధ్యక్షులు వరసాల ప్రసాద్ దృష్టికి తీసుకురావడంతో. వెంటనే ఆయన కంబాల శ్రీనివాసరావు తెలపగా బుధవారం 50, వేల రూపాయల నగదును కంబాల శ్రీనివాసరావు వరసాల ప్రసాద్ ఇచ్చి హాస్పటల్ కు పంపించారు. ఆ నగదును మణికంఠ భార్యకు దళిత నాయకుల చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, దళిత నాయకులు మచ్చా మోహన్, అవినాష్, మందపాటి సతీష్ పిల్లి హర్ష, కేబుల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్ భవన్ ముట్టడికి కదం తొక్కిన ఉప్పల్ శ్రేణులు



**ఉప్పల్, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** దేశ ప్రతిష్టను దెబ్బతీసేలా గౌతమ్ అధాని ఆర్థిక అవకతవకలు మణిపూర్ లో అల్లర్లపై ప్రధాని మోదీ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా బుధవారం ఏఐసిసి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన చలో రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ శ్రేణులు 10 డివిజన్ ల నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొని కదం తొక్కారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున నాయకులు కార్యకర్తలు రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అదానీ సంస్థలు లంచాలు ఇచ్చినట్లు అమెరికా దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. ఇది మనదేశ గౌరవానికి భంగం కలిగించడమేనని అన్నారు. అదానీపై విచారణ జరగాలని, జేపీసీలో చర్చించాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని గుర్తు చేశారు. అయినా కేంద్రం స్పందించడం లేదని అందుకే దేశవ్యాప్తంగా రాజ్ భవన్ ల ముట్టడి కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ చేపట్టిందని తెలిపారు.

## వినియోగదారుల హక్కులపై విద్యార్థులకు అవగాహన



**శ్రీకాకుళం, డిసెంబరు 18 (నిఘా న్యూస్):** వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 18నుండి 24డిసెంబర్ 2024 వరకు పాఠశాలలో వినియోగదారుల క్లుబ్బులను ఏర్పరిచి అవగాహన కల్పించాలని సూచించారు. అందులో భాగంగా బుధవారం సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో వినియోగదారుల ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులతో వినియోగదారుల హక్కులపై ప్రజలలో అవగాహన కలిగించడానికి మేలుకో మేలుకో వినియోగదారుడా మేలుకో, అరికడదాము అరికడదాము ఆన్లైన్ మోసాలను అరికడదాము,వినియోగదారుడా మేలుకో – నీ హక్కులను తెలుసుకో అనే నినాదాలు చేస్తూ డీ.జీ.పురం వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశమునుద్దేశించి ప్రధానోపాధ్యాయులు కె.చైతన్య అండ్ గైడ్ టీచర్ టి.భాస్కరరావు మాట్లాడుతూ మనమంతా వినియోగదారులమని, వినియోగదారుడుగా మన బాధ్యతలను,హక్కులను తెలుసుకోవాలని కోరారు. విద్యార్థుల ద్వారా ప్రజలలోను చైతన్యం కలిగించాలని ప్రభుత్వము విద్యార్థుల వినియోగదారుల క్లబ్ ప్రతీ పాఠశాలలోనూ ఏర్పాటు చేశారని తెలిపారు. మోసపూరిత ప్రకటనలు, ఆన్లైన్ మోసాలు,కల్తీ సరుకుల గూర్చి వివరిస్తూ, ఓటిపిల పట్ల అప్రమత్తతతో ఉండాలని తెలిపారు. మార్కెట్ దుర్వినియోగాలు,సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపేందుకు ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం ఒక అవకాశం అన్నారు. నేషనల్ కన్స్యూమర్ హెల్ప్లైన్ (ఎన్సీహెచ్) మొబైల్ యాప్లో కూడా బాధితులు ఫిర్యాదు చేయవచ్చునీ, ఫోన్లో కూడా ఫిర్యాదు చేయొచ్చు 1915, 1800114000 టోల్ ఫ్రీ నంబర్లకు కాల్ చేసి సమస్య చెబితే వారు పరిష్కరిస్తారనీ తెలిపారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు వీరభద్రరావు,ఆదికేశవరెడ్డి, లక్ష్మీకాంతం, తిరుపతిరావు, నాగేశ్వరరావు, లక్ష్మి,పార్వతి, ఉమా,రాము, చిన్నారావు, మురళీధరరాజు, రవికుమార్, విజయలక్ష్మి, మార్కండేయులు, దయాసాగర్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## తీవ్ర గాయాల నష్టపరిహారం



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం డివిజన్ శ్రీరామ్ నగర్ కు చెందిన గైక్వాడ్ బాలాజీ భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికుడిగా పనిచేస్తూ విధి నిర్వహణలో భాగంగా నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో శ్రీనివాస నగర్ కాలనీలో నాలుగవ అంతస్తులో సెంట్రింగ్ చెక్క కొడుతూ ప్రమాదవశాత్తు కిందపడి రెండు కాళు వెన్నుపూస విరిగిపోయాయి. ఇంటి యజమాని వెంకటరెడ్డి నిజాంపేట్ లో ఒక ప్రైవేటు హాస్పటల్లో చేర్చి వైద్యం ఖర్చులు చెల్లించి హాస్పటల్ నుండి వెళ్లిపోవడం జరిగింది. హాస్పిటల్ యాజమాన్యం రోగిని వెంటనే తీసుకెళ్లాలని ఒత్తిడి తేగా దిక్కుతోచని సెంట్రింగ్ కార్మికుడి కుటుంబ సభ్యులు సిఐటియు కుత్బుల్లాపూర్ మండల నాయకులని కలసి తమకు జరిగిన అన్యాయాన్ని తెలియజేశారు. వెంటనే స్పంధిచిన సిఐటియు నాయకులు హాస్పటల్ కు చేరుకొని ఇంటి యజమానితో చర్చించి ఐదు లక్షల రూపాయలు కుటుంబ సభ్యులకు హాస్పిటల్లో వైద్య ఖర్చులకి మూడు లక్షల రూపాయలు ఇప్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికులకు ఎలాంటి కార్మిక చట్టాలు లేకపోవడం వల్ల ఇంటి యజమానుల బిల్డర్ల దయాదాక్షిణ్యాలపై ఆధారపడ వలసి వస్తుందని దాదాపు మన రాష్ట్రంలో 50 లక్షల మంది అసంఘటిత రంగంలో మేస్త్రీలు పారకాళ్ళు, సెంట్రింగ్ ఎలక్ట్రిషన్లు, ప్లంబర్లు కార్పెంటర్లుగా పనిచేస్తున్న కార్మికులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాజిక భద్రత కల్పించి ప్రభుత్వమే ఉచితంగా వైద్యం అందించాలని తీవ్ర గాయాలతో మంచానికే పరిమితమైన కార్మికుల కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు పసుల అంజయ్య, నాయకులు ఐలాపురం, రాజశేఖర్, శంకర్, చంద్రశేఖర్ మధు తదితరులు పాల్గొన్నారు.

## ఛలో రాజ్ భవన్ కు మల్కాజిగిరి కాంగ్రెస్ నేతలు



**మల్కాజిగిరి, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** ఏఐసీసీ పిలుపుమేరకు టిపిసిసి ఆధ్వర్యంలో జరిగే ఛలో రాజ్ భవన్ కార్యక్రమానికి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ర్యాలీగా తరలివెళ్ళడం జరిగింది. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ జి ఎన్ వి సతీష్ కుమార్, బీకే శ్రీనివాస్, బాబు, సత్యనారాయణ,ఇందిరా ప్రియదర్శిని, ఆశా, రాందాస్ సంతోష్ ముదిరాజ్, ఇస్తారీ, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో



**నారాయణపేట, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా ఊట్కూరు మండల కేంద్రంలోని కొత్తపల్లి బిజ్వార్ గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో నారాయణపేట జిల్లా కలెక్టర్ అదేశనుసరంగా మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో దనంజయ గౌడ్ పాఠశాలలో వంటగది పాఠశాల శుభ్రంగా ఉంచాలని ప్రధాన ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్నం భోజనానికి ముందు విద్యార్థులు చేతులు శుభ్రంగా కడుక్కొని భోజనం చేసేటట్లు చూడాలని ఎంపీడీవో కోరారు. పాఠశాలలో రికార్డులు తనిఖీ చేసి విద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## గర్భిణీ స్త్రీలకు వైద్య ఆరోగ్య పరీక్షలు



**లోకేశ్వరం, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** మండలంలోని కనకాపూర్ గ్రామంలో బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. బరువు ఎత్తు బిపి షుగర్ రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్వైజర్ ఏఎన్ఎం మాట్లాడుతూ ప్రతీ గర్భిణీ స్త్రీలు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా తీసుకోవాలని, ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు వాడాలని, ఆకు కూరలు పండ్లు ఎక్కువగా తీసుకోవాలి అని ఆయన అన్నారు. అలాగే అంగన్వాడి కేంద్రము లో ఇచ్చే పౌష్టిక ఆహారం, గుడ్లు పాలు వాడాలని ఆయన మాట్లాడుతూ తెలిపారు. బరువు పనులు చేయరాదని అన్నారు. కాన్పు ఇంటి దగ్గర కాకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు కావాలన్నారు. అప్పుడే తల్లి బిడ్డ ఆరోగ్యంగా క్షేమంగా ఉంటారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ అరుంధతి ఏఎన్ఎం దీప ఆశాలు పాల్గొన్నారు.

## ముధోల్ నూతన ఎస్సైకి సన్మానం




**లోకేశ్వరం, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** ముధోల్ మండల నూతన ఎస్సైగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సంజీవ్ కుమార్ ని ముధోల్ మాజీ సర్పంచ్ ఉప సర్పంచ్ బుధవారం ముధోల్ పోలీస్ స్టేషన్లో ఎస్సైకి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం మీ సేవలు అమూల్యమైనవని, ప్రజా సమస్యల పరిష్కారానికి న్యాయపరంగా కృషి చేయాలని ఎస్సైని కోరారు. సన్మానించిన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముధోల్ తాజా మాజీ సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్, మాజీ ఉపసర్పంచ్ సంజు, బోరేగం సర్పంచ్ ఎర్రం మురళి, తదితరులు ఉన్నారు.

## మహిళలకు కుట్టు మిషన్ ధ్రువ పత్రాల పంపిణీ



**పెబ్బేరు, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** పెబ్బేరు మున్సిపాలిటీలో కుట్టు శిక్షణ పొందిన వారికి ధ్రువపత్రాలు పంపిణీ చేసిన స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ డైరెక్టర్ సాయి లక్ష్మీ కుట్టు శిక్షణ పొందిన వారు సొంతంగా కుట్టు కేంద్రాలు ఏర్పాటు చేసుకుని స్వయంగా ఆర్థికాభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విహారి కృష్ణ, శ్రీరామ్ కిషోర్,ఇన్స్ట్రక్టర్ దేవేంద్రమ్మ,శిక్షణ పొందిన మహిళలు జ్యోతి, జి.కరుణశ్రీ, సరోజ,శారద సువర్ణ పుష్పలత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మి గణపతి హెూమం



**గోకవరం, డిశంబర్ 18 (నిఘా న్యూస్):** సంకష్టహర చతుర్థి పర్వదినం సందర్భంగా స్థానిక తంటికొండ రోడ్ లోని సీఎండీ కార్యాలయం వద్ద లక్ష్మి గణపతి హెూమాన్ని విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు, పద్మావతి దేవి గంగారత్నం దంపతులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలందరూ ఎల్లప్పుడూ సుఖ, సంతోషాలతో జీవించాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ఏటా పాడి పంటలు బాగా పండాలని, అన్నదాతలు, వ్యాపారస్తులు, కార్మికులు, కర్షకులు, అన్ని రంగాల వారు ఆయురారోగ్యాలతో ఉండాలనే సంకల్పంతో గత కొన్ని నెలల నుంచి ప్రతి నెల లోక కళ్యాణార్థం లక్ష్మి గణపతి హెూమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, తెలిపారు. హిందూ ధర్మ పరిరక్షణకు, సమాజ న సేవా కార్యక్రమాలకు ఎటువంటి అవధులు లేకుండా కొనసాగిస్తూనే ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి తమన్నా దొర, రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాధరావు శర్మ, కట్టా కళ్యాణ్,రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మట్టా మంగరాజు, బీజేపీ మండల అధ్యక్షులు సత్తి వెంకట రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలలో షణ్ముఖ మాస్టర్ కు బహుమతుల పంట



**శ్రీకాకుళం, డిసెంబరు 18 (నిఘా న్యూస్):** యుటిఎఫ్ స్వర్ణోత్సవాల సందర్భంగా 15 వ తేదీన విజయవాడలో ఉపాధ్యాయులకు నిర్వహించిన రాష్ట్ర సాంస్కృతిక పోటీల్లో కోటబొమ్మాళి మండలం కొత్తపల్లి జెడ్.పి.హెచ్.ఎస్.కి చెందిన ఆంగ్ల ఉపాధ్యాయులు షణ్ముఖ మాస్టర్ కు టీచర్ 2040 ఏడీ నాటికకు ప్రథమ బహుమతి, పప్పెట్రీకి ప్రథమ బహుమతి, అభ్యుదయ గీతాలలో ప్రత్యేక ప్రశంసా బహుమతి మొత్తం మూడు బహుమతులను కైవశం చేసుకున్నారు. శ్రీకాకుళం జిల్లా నుండి రాష్ట్ర పోటీలకు ఐదుగురు పాల్గొనగా మొత్తం ఎనిమిది బహుమతులు పొందారు. ఇందులో కోటబొమ్మాళి మండలం కి చెందిన షణ్ముఖ రావు మూడు, బడగల చిన్నారావు రెండు మొత్తం ఐదు బహుమతులు తీసుకు రావడంతో యుటిఎఫ్ జిల్లా,మండల శాఖ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసారు. అలాగే నందిగాం కి చెందిన బి.శంకర రావు ,పాతపట్నంకి చెందిన చిరంజీవి,టెక్కలికి చెందిన దుర్యోధనలు ఒక్కొక్కటి చొప్పున బహుమతులు పొందారు. వీరికి జనవరి అయిదు తారీఖు నుండి కాకినాడలో జరిగే స్వర్ణోత్సవ మహాసభల్లో బహుమతులు అందజేస్తారు.

## రైల్వే వంతెన నిర్మాణాన్ని వేగవంతం చేయండి

### మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందజేసిన నేతలు



**ఘట్ కేసర్, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** ఘట్కేసర్ రైల్వే వంతెన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రాన్ని అందజేసిన ఘట్కేసర మున్సిపాలిటీ చైర్మన్ పావని. 12 ఏళ్ల క్రితం మొదలైన ఘట్కేసర్ రైల్వే వంతెన నిర్మాణం ఇంతవరకు పూర్తి కాకపోవడం గమనార్హం అని ఘట్కేసర్ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, నాయకులు హరివర్ధన్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రాన్ని అందజేశారు. 12 ఏళ్లుగా ఘట్కేసర్ ప్రజానీకం నరకయాతన అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. కాంట్రాక్టర్కు డబ్బులు చెల్లించక పోవడంతో కాంట్రాక్టర్ నిర్మాణం పనులను నిలుపుదల చేసినట్లు వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. నిర్మాణ జాప్యం మూలాన్ని గుర్తించి వీలైనంత త్వరలో రైల్వే వంతెన నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ నాయకులు పాల్గొన్నారు.

## కారు టైరు పేలి ఉపాధ్యాయురాలి మృతి



**శ్రీకాకుళం, డిసెంబరు 18 (నిఘా న్యూస్):** కోటబొమ్మాళి మండలం పాకివలస గ్రామ సమీపంలో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆముదాలవలస మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన ఎస్ త్రివేణి ఉపాధ్యాయురాలు టెక్కలి మండలం సన్యాసిపేట పాఠశాలకు వెళుతుండగా కోటబొమ్మాళి మండలం పాకివలస సమీపంలో జాతీయ రహదారిపై కారు టైరు పేలి డివైడర్ను ఢీకొని పల్టీలు కొడుతూ త్రివేణి స్కూటీని ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన ఉపాధ్యాయురాలు అక్కడికక్కడే మృతి చెందింది. కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులు గాయాలతో బయటపడ్డారు. విషయం తెలుసుకున్న నేషనల్ హైవే సిబ్బంది, పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ ను క్రమబద్ధీకరిస్తూ, కోటబొమ్మాళి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**మద్దూర్, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** ఇందిరమ్మ ఇండ్ల సర్వే యాప్ లోని అన్ని వివరాలను సమగ్రంగా నమోదు చేసి సర్వేను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. బుధవారం మద్దూరు మండల మండల కేంద్రంతో పాటు మండలంలోని పెదిరిపాడ్ గ్రామంలో కొనసాగుతున్న సర్వేను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వేను దరఖాస్తుల వారీగా క్షుణ్ణంగా పరిశీలించి చేయాలన్నారు. సర్వేలో ఏమైనా అనుమానాలు వస్తే ఉన్నతాధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. రోజుకు ఎన్ని ఇండ్ల సర్వే పూర్తవుతుందని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇంటి డాక్యుమెంట్లను ఆమె పరిశీలించి ఒక్క దరఖాస్తును కూడా వదలకుండా సర్వే చేయాలని అధికారులకు ఆదేశించారు. అయితే కొన్ని తండాలలో కొందరు వలస వెళ్లడంతో ఇళ్లు తాళాలు వేసి ఉన్నాయని సర్వే సిబ్బంది కలెక్టర్ కు దృష్టికి తీసుకువెళ్లగా వలస వెళ్ళిన వారికి ముందస్తు



సమాచారం ఇచ్చి ఒకరోజు ముందే టాం టా%శీ% వేయించి సర్వేకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు. ఉదయం, సాయంత్రం వేళల్లో సర్వే చేస్తే ప్రజలు అందుబాటులో ఉంటారని ఆమె చెప్పారు. మద్దూరు మండల కేంద్రంలో కొందరు మహిళలు గత కొన్నేళ్ల క్రితం నుంచి తాము ఇక్కడే అద్దె ఇండ్లలో నివాసం ఉంటున్నామని, తమకు ఇళ్లు కట్టుకోడానికి సొంత జాగాలు కూడా లేవని కలెక్టర్ కు విన్నవించగా స్పందించిన కలెక్టర్ స్థలాలు లేని వాళ్ళ కోసం పక్కా ఇండ్లు నిర్మించే విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. అనంతరం మండలంలోని పెదిరిపాడ్ గ్రామంలో జరుగుతున్న సర్వేను కలెక్టర్ పరిశీలించారు. సర్వర్ సమస్య ఉందని, సర్వే నెమ్మదిగా సాగుతోందని అక్కడి సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. రోజూ సర్వర్ సమస్య ఉండదని, ఉదయం, సాయంత్రం పూటలలో సర్వే చేస్తే అన్నింటికీ వెసులుబాటు అవుతుందని ఆమె సూచించారు. సర్వే యాప్ లో సమగ్ర వివరాలను నమోదు చేస్తున్నారా అని అడిగిన కలెక్టర్. గతంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయి ఉంటే తప్పనిసరిగా యాప్ లో ఎంట్రీ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో మద్దూరు తహసిల్దార్ మహేష్ గౌడ్, ఎంపీడీఓ నరసింహ రెడ్డి, రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు



**శ్రీకాకుళం, డిసెంబరు 18 (నిఘా న్యూస్):** టెక్కలి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏబివిపి ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వినియోగం దుష్ప్రభావాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టెక్కలి ఎస్.ఐ.రాము మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే జరిగే అనర్థాలు పోలీస్ సెక్షన్ కోసం తెలియజేశారు.ఏ.బి.వి.పి స్టేట్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు మురళీ మాట్లాడుతూ విద్యార్థి స్థాయిలో ఉన్నప్పుడు విద్య కోసం ఆలోచించాలని, జీవితం నాశనం చేసే మాధకద్రవ్యాల కోసం ఆలోచన చేయకూడదని అన్నారు. శ్రీకాకుళం జిల్లా ఎస్.ఎఫ్.డి కన్వీనర్ మదన్ మాట్లాడుతూ చదువుతూ జీవితంలో విజయం సాధిద్దామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం రోణంకి శ్రీనివాస్,విద్యార్థులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులతో భూ వివాదాల పరిష్కారం

## స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కెఆర్ఆర్ సి భాస్కర్ రెడ్డి

**గోకవరం, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** భూమికి సంబంధించిన ఏదైనా సమస్యలు ఉంటే స్థానిక రెవెన్యూ సిబ్బంది ద్వారా 45 రోజుల్లో పరిష్కరించ బడతాయని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె ఆర్ ఆర్ సి భాస్కర్ రెడ్డి తెలిపారు. గోకవరం గ్రామంలో బుధవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని పలు రైతు సమస్యలను స్వీకరించారు. అధికారులే మీ వద్దకు వచ్చినప్పుడు అలసత్వం వహించకుండా సమస్యలను తెలపాలని రైతులకు సూచనలిచ్చారు. రైతుల సమస్యలను తీర్చడం కోసం, ప్రభుత్వ కార్యాలయల చుట్టూ ప్రజలు తిరగాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం ప్రత్యేకంగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని వాటిని ప్రజలందరూ సద్వినియోగ పరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి నాగ మల్లేశ్వరావు, తహశీల్దార్ ఏం. వి.సాయి ప్రసాద్, రెవెన్యూ శాఖ అధికారులు,అటవీ శాఖ అధికారులు, టిడిపి మండల కన్వీనర్ మంగరౌతు రామకృష్ణ, సొసైటీ మాజీ చైర్మన్ గాజింగం సత్తిబాబు, టిడిపి నాయకులు దాసరి రమేష్,గోకవరం





గ్రామ పంచాయతీ కార్యదర్శి శిరీష, మాజీ ఎంపీటీసీ పులపర్తి బుజ్జి, మండల ప్రధాన కార్యదర్శి నలమహారాజు, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు రాయవరపు శ్రీనివాసరావు, మండిగ గంగాధర్, జనసేన టౌన్ కన్వీనర్ పదిలం మురళి, మండల ఉపాధ్యక్షులు గవిన దుర్గాప్రసాద్, టిడిపి వార్డు మెంబర్ చిటికెల పాండు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టిడ్కో గృహ సమస్యలను పరిష్కరించండి

## కౌడా చైర్మన్ తుమ్మల రామస్వామి



**పెద్దాపురం, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** కాకినాడ జిల్లా వ్యాప్తంగా టిడ్కో గృహ సముదాయాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చాలని కౌడా చైర్మన్ తుమ్మల రామస్వామి విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా టిడ్కో కార్పోరేషన్ చైర్మన్ అజయ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. గత పదేళ్ళగా సమస్యలు ఎక్కడ వేసిన గొంగిళలాగ ఉన్నాయని, జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో టిడ్కో గృహ సముదాయాల లబ్ధిదారులు పూర్తిగా నిరాదారణకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.టిడ్కో చైర్మన్ ను కలిసిన వారిలో జనసేన పార్టీ పెద్దాపురం పట్టణ అద్యక్షుడు పొలమరశెట్టి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సమస్యల పై సమన్వయ సమావేశం

## కాకినాడ జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దండి: మంత్రి నారాయణ



**పెద్దాపురం, డిసెంబరు 18 (నిఘా న్యూస్):** కూటమి నేతలు ప్రజాప్రతినిధులు సమన్వయంతో కాకినాడ జిల్లా అన్ని విధాలుగా అభివృద్ధి వైపు పయనించేలాగ కృషి చేయాలని పట్టణాభివృద్ధి, పురపాలకశాఖ మంత్రి కోరారు.పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప స్వగృహంలో జిల్లా ప్రజా ప్రతినిధులతో కలిసి సమన్వయం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఎమ్మెల్యేలు నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రు, వనమాడి కొండబాబు, వరుపుల సత్యప్రభ, మాజీ ఎమ్మెల్యే వర్మ, కౌడా చైర్మన్ తుమ్మల రామస్వామి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు చిలుకూరి రామ్ కుమార్ తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యాదయ్య గురుస్వామి ఆధ్వర్యంలో మహా పడిపూజ

**చౌటుప్పల్, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** బుధవారం అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప 18 వ పదునెట్టంబడి మహా పడిపూజను కందుల యాదయ్య గురు స్వామి, నరేష్ నిర్వహించారు. ఈ మహా పడిపూజను బొబ్బిళ్ళ మురళి గురుస్వామి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి మాట్లాడుతూ శ్రీ హరిహర పుత్రుడు అయ్యప్పస్వామి వారి 18వ శబరి యాత్ర చేయడం సామాన్య మానవులకు సాధ్యమయ్యే పని కాదు శ్రీధర్మశాస్త్ర హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి అనుగ్రహం ఉంటేనే సాధ్యమని అన్నారు ప్రతి ఒక్కరు దైవ మార్గంలో నడుస్తూ ప్రజల పట్ల ప్రతి జీవి పట్ల ప్రేమానురాగాలు అందిస్తూ మళ్లీ తప్పులు చేయకుండా జీవనం గడపాలని కోరారు. మహా పడిపూజ చేసిన కందుల యాదయ్య గౌడ్ గురుస్వామి మాట్లాడుతూ 36 సంవత్సరాల క్రితం మొదటిసారి అయ్యప్ప మాల వేసుకున్నాను నా 18వ శబరి యాత్ర పూర్తి కావడానికి నాకు 36 సంవత్సరాలు పట్టింది. అయ్యప్ప స్వామి అగ్రహం లేనిదే ఇది నాకు సాధ్యం కాలేదు చౌటుప్పల అయ్యప్ప దేవాలయంలో 18వ పదినెట్టాంబడి పూజ చేసుకోవడం నా అదృష్టం అయ్యప్ప నామం శరణమయ్యప్ప అని అయ్యప్ప నామస్మరణ చేయకపోతే శబరిమల అయ్యప్ప స్వామి దర్శన భాగ్యం కలగదు. ప్రతి ఒక్కరు జీవితంలో ఒక్కసారైనా అయ్యప్ప మాల వేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ఉపాధ్యక్షులు తూర్పాటి శంకర్ గురుస్వామి ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి, గురుస్వాములు దేవరపల్లి



గోవర్ధన్ రెడ్డి ఉప్పు ఆంజనేయులు అంతటి రాము గౌడ్ సుక్క సుదర్శన్ పెద్దగోని రమేష్ గౌడ్ కందుల వెంకటేశం నల్లంకి శ్రీనివాస్ గౌడ్ శేఖర్ గౌడ్ కామిశెట్టి శ్రీనివాస్ గుప్తా చిదుగుళ్ల లింగస్వామి పిల్లి శేఖర్ కుంటల శశికాంత్ ఉస్కగుల నాగరాజుగౌడ్ బోరెం దయాకర్ రెడ్డి దేప అనిల్ పల్సం రాజేష్ గౌడ్ పాశం కృష్ణ శ్రీశైలం యాదవ్ కొలను రాందాస్ దోర్నాల పాండు కడారి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# పిఎంపి వైద్యుల నూతన కార్యవర్గం



**లోకేశ్వరం, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** మండలం ఆర్.ఎం.పి పి ఎంపీ అసోసియేషన్ కార్యవర్గాన్ని బుధవారం మండల కేంద్రంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ సాగర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు గంగాధర్ గోడిసెరా ప్రధాన కార్యదర్శి. విక్రమ్, గద్చుందాకోశాధికారి ప్రవీణ్ పు ష్పూర్, ఉపాధ్యక్షుడుగా భూపేష్ పొట్టి పెల్లి, సహాయ కార్యదర్శి.శ్రీనివాస్ గౌడ్, సలహాదారులు, రాజేశ్వర్, రాంప్రసాద్, సుభాష్, ప్రవీణ్, సంజీవ్, రతన్, లను ఎన్నుకున్నారు వారుమాట్లాడుతూ పిఎంపి వైద్యుల అభ్యున్నతికి పాటుపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పిఎంపి వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు పట్టణంలోకి భారీ వాహనాల రాకపై నిషేధం

## భారీ వాహనాలు రాకుండా హెచ్చరిక బోర్డు ఏర్పాటు





**ఇల్లందు, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** ఇల్లందు పోలీస్ ఆధ్వర్యంలో కరెంట్ ఆఫీస్, జగదాంబ సెంటర్ గోవింద్ సెంటర్. కారేపల్లి ఎక్స్ రోడ్ ప్రదేశాలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ బత్తుల సత్యనారాయణ మాట్లాడుతూ ఇల్లందు పట్టణంలోకి భారీ వాహనములు ఉదయం 8 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు పట్టణంలోనికి ప్రవేశం లేదు. బొగ్గు టిప్పర్లు, బొగ్గులోడ్ ద్వారా వచ్చే వెహికల్స్ అన్నీ కూడా కరెంట్ ఆఫీస్ మీదుగా లలితాపురం. ఓసి క్రాస్ రోడ్ మీదుగా. డి బ్లాక్ ద్వారా, చేరుకొని బొగ్గు అన్లోడ్ చెయ్యాలని సూచించారు. మరల అదే మార్గం ద్వారా తిరిగి వెళ్లాలి అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బొగ్గు టిప్పర్లు టౌన్ లోకి రావడానికి అనుమతి లేదు. కావున టిప్పర్ యజమానులు, బొగ్గు ట్రిప్పర్లు నడిపే డ్రైవర్లు కు సూచించారు.

# తొమ్మిదవ రోజుకు చేరిన.. సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్ష

**జగిత్యాల, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** జగిత్యాల జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె 9వ రోజుకు చేరింది. బుధవారం మాజీ మున్సిపల్ చైర్మన్, జగిత్యాల జిల్లా బిజెపి ఇంచార్జి నాయకులు భోగ శ్రావణి సమ్మె శిబిరానికి వచ్చి సమగ్ర శిక్ష ఉద్యోగులు రెగ్యులర్ అయ్యేవరకు బిజెపి శాసనసభ్యుల సహకారంతో అసెంబ్లీలో, పార్లమెంటులో కొట్లాడి ఉద్యోగులందరూ రెగ్యులర్ అయ్యేంతవరకు బిజెపి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. గత సంవత్సరం సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరవధిక సమ్మె 29 రోజులు



చేసినప్పుడు అప్పుడు పిసిసి హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి సమ్మె శిబిరానికి విచ్చేసి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే టీ తాగే సమయంలో సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేపించి అందరికీ టీ తాగించి పంపిస్తామని హామీని ఇవ్వడం జరిగింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినప్పటికీ సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయకపోవడంతో సీఎం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని, ఖాళీ టీ కప్పులతో సమ్మెలోని ఉద్యోగులందరూ నిరసన వ్యక్తం చేశారు. విద్యావ్యవస్థ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ విద్యా వ్యవస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని జగిత్యాల జిల్లా శాఖ సమగ్ర శిక్ష అధ్యక్షులు బర్ల నారాయణ, జనరల్ సెక్రెటరీ కుదుకల రవీందర్, కోశాధికారి చిట్యాల రవి, ఫారుక్ జిల్లా కమిటీ సభ్యులు, కేజీబీవీ సిబ్బంది కోరారు.

# జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడికి జర్నలిస్టుల సన్మానం





**వలిగొండ, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పడిన వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రెస్ క్లబ్ లో బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి సందర్శించడం జరిగింది. వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా జర్నలిస్టులు పనిచేయడం ఎంతో అభినందనీయమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, అధ్యక్షుడుబాలగోనిహనుమంతు గౌడ్, ఉపాధ్యక్షుడు కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి బల్గూరి వెంకట్ రెడ్డి,కార్యదర్శి దేశపాక కృష్ణస్వామి కోశాధికారి మార్క భగవంత గౌడ్, మీడియా ప్రతినిధి సంగిశెట్టి క్రిస్టఫర్, సభ్యులు బొడిగే సుదర్శన్, నీలం నరేందర్, జర్నలిస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ జిల్లా ఎస్పీని కలిసిన బైరెడ్డి



**నంద్యాల, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** నంద్యాల జిల్లా ప్రజల సమస్యలు నంద్యాల జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జిల్లా ఎస్.పి ఆదిరాజ్ సింగ్ రాణా, జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ ల దృష్టికి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి తీసుకెళ్లారు. బుధవారం సాయంత్రం నంద్యాల బొమ్మల సత్రంలోని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంకు వచ్చిన ప్రజలు, కొందరు భాధితులు, రైతుల సమస్యలు తెలుసుకున్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ప్రజల సమస్యలు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. నంద్యాల ఎంపీ ఆఫీసుకు వచ్చిన ప్రజల సమస్యలు అధికారులకు విన్నవించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని, నంద్యాల జిల్లా ప్రభుత్వం ఆసుపత్రి ముందు 27 చిరు వ్యాపార కుటుంబాలకు భరోసా ఇచ్చిన జిల్లా ఎస్పి ఆదిరాజ్ సింగ్ రాణాకు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ధన్యవాదములు తెలిపారు. పలు గ్రామాల రైతుల భూముల సమస్యలు జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ల ద్వారా పరిష్కారం జరుగుతుందని ఆయన అన్నారు.

# నాన్న బాటలో నడిచి సేవ చేసుకుంటాను


## డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

**నిజాంపేట్, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా జాంబికుంట గ్రామానికి చెందిన జయరాం రెడ్డికి సిఎంఆర్ఎఫ్ చెక్కు రూపాయలు 60 వేలు, అదే గ్రామానికి చెందిన సత్యయ్య సీఎంఆర్ఎఫ్ 36 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ నారాయణఖేడ్ అభివృద్ధి చెందింది అంటే మా నాన్న స్వర్గీయ కిష్టారెడ్డి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేశారు. నియోజకవర్గంలో కరెంటు కోతలు లేకుండా సబ్ స్టేషన్ లు నిర్మించారు. అలాగే



నా ప్రాంతం విద్యాపరంగా వెనుకబడి ఉందని చాలా గ్రామాల్లో స్కూల్ కు బిల్డింగ్స్ కటించిన ఘనత మా నాన్నది. జుక్కల్ శివారులో డిగ్రీ కాలేజ్ పాలిటెక్నిక్ కాలేజ్ గురుకుల పాఠశాలలకు పునర్జీవం పోశారని తెలియజేశారు. నాన్న బాటలో నడిచి నా ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని తెలియజేశారు. అలాగే అన్నగారు శాసనసభ్యులుగా గెలుపొందిన వెంటనే నా ప్రాంత ప్రజలు విద్యాపరంగా వెనుకబడి ఉందని, విద్య ఉంటేనే అన్ని రంగాలలో రాణిస్తారని శాసనసభ్యులు డాక్టర్ పొట్లోళ్ల సంజీవరెడ్డి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు రఘుపతి రెడ్డి, నరసింహారెడ్డి, రవి, జ్ఞాన్ రెడ్డి, ఈశ్వరప్ప మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**పటన్ చెరు, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** పటాన్ చెరు మండలం లక్డారం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ వేడుకలు ఘనంగా సాగాయి. ఈ సందర్భంగా పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేసి వారిని ఘనంగా సన్మానించారు.



జగిత్యాల నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీలో జగిత్యాల పట్టణ 36వ వార్డు కి చెందిన చేట్పల్లి కిషన్ విమల దంపతుల గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై శుభా కాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ రాధిక దంపతులు, మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి. ఈ కార్యక్రమంలో కమిషనర్ చిరంజీవి, ఏ ఈ శరన్, నాయకులు ప్రబాత్ సింగ్ ఠాగూర్, శ్రీరామ్ బిక్షపతి, పోతునుక మహేష్,రంగు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

*-జగిత్యాల, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):*

## వైభవంగా మహా పడిపూజ



**చిలుకానగర్, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు బంటి (సాయిబాబా) ఆధ్వర్యంలో వారి స్వగృహమునందు ఏర్పాటుచేసిన అయ్యప్ప మహా పడిపూజకు ఉప్పల్ ఎమ్మెల్యే తనయుడు బండారి అఖిల్, కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాయకులు బంటి గౌడ్ అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఎంతో అంగరంగ వైభవంగా ఏర్పాటు చేశారని అదేవిధంగా అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ పూజా కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎంఆర్ కాలనీలో కమిషనర్ పర్యటన



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** మున్సిపల్ కమిషనర్ వి మల్లికార్జున పట్టణ పర్యటనలో భాగంగా బుధవారం స్థానిక వైఎంఆర్ కాలనీ నందు సాయిబాబా దేవాలయం సందు నందు ఇంటింటి చెత్త సేకరణ పరిశీలించారు. అదేవిధంగా అరవింద ఆశ్రమం వీధి పెద్దమ్మతల్లి చెట్టు ఏరియాలలో పారిశుధ్య పనులను పర్యవేక్షించారు.అలాగే స్థానిక వార్డులో ఖాళీ స్థలాలను గమనించి యజమానులకు వారి స్థలాల నందు పెరిగినటువంటి పిచ్చి మొక్కలను శుభ్రం చేసుకోవాల్సిందిగా వార్డు కార్యదర్శిలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్ర్యమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వి.సుబ్బారాయుడు పాల్గొన్నారు.


## ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** స్థానిక శివాలయం సమీపంలో ఉన్న శ్రీకృష్ణాలయంలో, వైఎంఆర్ కాలనీలోని శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో, పాత మార్కెట్ లోని లలితా దేవి రతనాల వెంకటేశ్వర స్వామి ఆలయంలో, మహాలక్ష్మీ సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో, బొల్లవరం లోని శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా మూలవిరాట్టులతో పాటు గోదాదేవి, రంగనాథ స్వామి అలంకరణ నిర్వహించి, ప్రత్యేక గో క్షీర, పంచామృత అభిషేకం, పుష్పాలంకరణ, పూజలు, తిరుప్పావై కీర్తనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు స్వామి, అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## పాయకరావుపేటలో ఈనెల 28న జాబ్ మేళా

### జాబ్ మేళా పోస్టరును ఆవిష్కరించిన హెూం మంత్రి



**విశాఖపట్నం, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** ఏపీ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో పాయకరావుపేటలో ఈనెల 28న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మంత్రి స్వగృహం వద్ద ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హెూం మంత్రి అనిత రెవెన్యూ మంత్రి సత్య ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెూం మంత్రి మాట్లాడుతూ ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు. నిరుద్యోగులు అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. సుమారు యాభై కి పైగా కంపెనీలు వస్తున్నాయన్నారు.

# కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

- విద్యార్థినులకు నాణ్యమైన భోజనం పెట్టాలి
- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**మద్దూర్, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** మద్దూర్ మండలంలోని పేదిరిపాడ్ కస్తూర్బా గాంధీ పాఠశాలను బుధవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలను తనిఖీ చేసేందుకు ఇప్పటివరకు ఎవరెవరు వచ్చారని అడగగా రెవిన్యూ అదనపు కలెక్టర్, ట్రైనీ కలెక్టర్, సివిల్ సప్లై అధికారితో పాటు తహసిల్దార్ కూడా పాఠశాలకు వచ్చి వెళ్లారని ఎస్ ఓ గౌరమ్మ కలెక్టర్ కు తెలిపారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. బుధవారం మెనూ ప్రకారం ఏమేమి వంట చేశారని ఏజెన్సీ నిర్వాహకులను ప్రశ్నించారు. బుధవారం బెండకాయ కర్రీకి బదులుగా టమాటా కర్రీ చేయడాన్ని కలెక్టర్ తప్పు పట్టారు. ఖచ్చితంగా మెనూ ప్రకారమే నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని పాఠశాల ఎస్ఓ ను ఆదేశించారు. విద్యార్థులకు భోజనం వండే బియ్యంతో పాటు కూరగాయలు, పప్పు, ఇతర వంట సామాగ్రిని పరిశీలించిన తర్వాత బాగుంటేనే వంట చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజనం వండిన తర్వాత పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు, మెస్ కమిటీ విద్యార్థులు ముందుగా రుచి చూసిన తర్వాతే విద్యార్థులకు వడ్డించాలన్నారు. బియ్యంలో పురుగులు ఏమైనా ఉంటున్నాయా అని వంట ఏజెన్సీ నిర్వాహకులను ప్రశ్నించారు. పురుగులు ఏమీ లేవని, ఒకరోజు ముందే బియ్యాన్ని శుభ్రం చేసి మరుసటి రోజు వాటిని మధ్యాహ్న భోజనానికి





ఉపయోగిస్తున్నామని ఏజెన్సీ సభ్యులు కలెక్టర్ కు తెలిపారు. విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ తిన్నారు. ఉపాధ్యాయులు, మెస్ కమిటీ విద్యార్థులకు రుచి చూడాలని చెప్పారు. కలెక్టర్,అధికారులు, ఉపాధ్యాయులు తిన్న తర్వాతే విద్యార్థులకు వడ్డించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ కాసేపు ముచ్చటించారు. ఉదయం ఏం తిన్నారని అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం బాగుంటుందా, లేదా అని అడిగారు. బాగుంటే బాగుందని, లేకపోతే లేదని ధైర్యంగా చెప్పాలని విద్యార్థులకు ఆమె సూచించారు. బాగా లేకపోతే మళ్లీ వండి వడ్డిస్తారని చెప్పారు. కాగా పాఠశాలలో ఆర్వో ప్లాంట్ చెడి పోవడంతో బోరు నీటినే విద్యార్థులు తాగుతున్నారని, ఆర్వో ప్లాంట్ అవసరమని,అలాగే పాఠశాలకు ప్రత్యేకంగా ఒక ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేయాలని ఎస్. ఓ. కలెక్టర్ ను కోరారు. స్పందించిన కలెక్టర్ వెంటనే ఆర్వో ప్లాంట్ మరమ్మతులు చేయించాలని, మిషన్ భగీరథ తాగునీటి పైప్ లైన్ ను పాఠశాలకు వేయించాలని, విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి ట్రాన్స్ ఫార్మర్ ను కూడా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ తహసిల్దార్ మహేష్ గౌడ్ కు సూచించారు. అలాగే బోరు నీటిని ల్యాబ్ కి పంపించి పరీక్షించాలని తెలిపారు. ఆ తరవాత పాఠశాలలోని ఫిర్యాదుల పెట్టెలో విద్యార్థులు రాసి వేసిన రెండు ఫిర్యాదులను కలెక్టర్ చదివారు. కొందరు టీచర్లు తమను బేధ భావంతో చూస్తున్నారని విద్యార్థినిలు ఆ ఫిర్యాదులో రాశారు. ఇది చదివిన కలెక్టర్ మరోసారి విద్యార్థినులతో ఇంట్రాక్ట్ అయ్యారు. చిన్న చిన్న సమస్యలను పట్టించుకోకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలని, చదువుపై దృష్టి పెట్టాలని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదువుకోవాలని సూచించారు. టీచర్లు కూడా విద్యార్థినులందరినీ సమాన దృష్టితో చూడాలని కలెక్టర్ కోరారు.

## శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలకు నాక్ బి, ప్లస్ ప్లస్ గుర్తింపు

### అభినందించిన ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమం నందు గల శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలకు నాక్ బి ంం గుర్తింపు రావడం జరిగింది. ఈ నాక్ అక్రిడేషన్ గాను సిజిపిఏ 2.86 పాయింట్స్ రావడం జరిగింది దీనికి గాను నాక్ నందు బి ప్లస్ ప్లస్ రావడం జరిగింది. బుధవారం ఈ సందర్భంగా ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందాన్ని అభినందించారు. ప్రొద్దుటూరులో బి ప్లస్ ప్లస్ సాధించిన మొదటి కాలేజీ గా శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ ఉండడం చాలా సంతోషకరమని, విద్యార్థినీ విద్యార్థులకు మంచి సౌకర్యాలతో కూడినటువంటి ఉన్నతమైన విద్యను ఇస్తున్నటువంటి 20 సంవత్సరాల ఈ కళాశాల ఇంకా అభివృద్ధి చెందాలని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ అరకట వేముల హరి నారాయణ మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు మంచి విద్యను అందించడానికి అన్ని మెరుగైన సౌకర్యాలను అనగా మంచి కంప్యూటర్ ల్యాబ్, ఈ క్లాస్ రూమ్, ల్యాబ్స్, లైబ్రరీ, క్లాస్ రూమ్స్, ఎన్.సి.సి., ఎన్ ఎస్



ఎస్, స్కౌట్స్ అండ్ గైడ్స్ వీటన్నిటికీ నాక్ నందు బి ప్లస్ ప్లస్ గుర్తింపు రావడం ఆనందంగా ఉందని దీనికి సహకరించిన కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం, కళాశాల శ్రేయోభిలాషులు మిత్రులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## కంచిపట్టు చీరల వస్త్రాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** స్థానిక లైట్ పాలెం సెంటర్ లోని పొట్టి శ్రీరాములు విగ్రహం వెనుక శ్రీ విష్ణు శిల్క్స్ కంచిపట్టు చీరల సొసైటీ నూతన వస్త్రాలయాన్ని బుధవారం ప్రారంభించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రారంభించారు. ఈ వస్త్రాలయం త్వరితగతిన అంచెలంచెలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. వినియోగదారులకు సరసమైన ధరలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామి రెడ్డి, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ నందం రామయ్య, ఆర్యవైశ్య సభ కార్యవర్గ సభ్యులు వంకదార భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి


**శ్రీకాకుళం, డిసెంబరు 18 (నిఘా న్యూస్):** ప్రపంచ మేథావి,నవభారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న నిమ్నజాతుల ముద్దుబిడ్డ బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి అర్ అంబేద్కర్ పై పార్లమెంటు వేదికగా అంబేద్కర్ అనడం ఫ్యాషన్ గా మారిందనీ, దేవుడు పేరు స్మరిస్తే స్వర్గంలో స్థానం దక్కుతుందని అమిత్ షా వ్యాఖ్యానించడం బిజెపి అసలు రంగు బయటపడిందని దళిత సంఘాల జెఎసి తీవ్రంగా ఖండించింది. బీజేపీ ఫాసిస్టు, నియంతృత విధానానికి నిదర్శనమని తక్షణమే కేంద్ర మంత్రి పదవి నుంచి అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని జిల్లా దళిత సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేస్తూ బుధవారం రాత్రి శ్రీకాకుళం అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వు ఒత్తులుతో నిరసన కార్యక్రమం చేపట్టారు.ప్రపంచం వ్యాప్తంగా ముఖ్యంగా భారతదేశంలో ప్రజలు స్వేచ్ఛ వాయులు పిల్చుతున్నది అంబేద్కర్ వల్లే అనే వాస్తవాన్ని మర్చిపోకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో




సామాజిక న్యాయ పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి డి గణేష్, కులనిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మీస్కా కృష్ణయ్య, మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి బోనేలా అప్పారావు,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి బోసు.మన్మదరావు, నగర అధ్యక్షుడు కానుకూర్తి గోవింద్, దళిత హక్కుల పరిరక్షణ సమితి జిల్లా నాయకులు బైరీ ధనరాజ్, సూరిబాబు, ముచ శ్యామ్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రాకోటి రాంబాబు, మానవహక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కేవీ జగన్నాథం, సామాజిక న్యాయ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కళ్లేపల్లి రాంగోపాల్, మాల మహానాడు నాయకులు తెప్ప.పాండురంగారావు,బడే కామరాజు, ఎస్సీ,ఎస్టీ టీచర్స్ యూనియన్ నాయకులు రమేష్, ప్రముఖ న్యాయవాది మురళీకృష్ణ, జాన్, ఎడ్ల జనకిరావు, యజ్జల గురుమూర్తి, బొడ్డేపల్లి భూపతిరావు,బి.టి.ఏ నాయకులు సిర మేష్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

### పటాన్ చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్




**పటాన్ చెరు, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తామంతా నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తున్నామని, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేద బడుగు బలహీన వర్గాల వారికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నామని పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కష్టకాలంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొంది, అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్న గుమ్మడిదల గ్రామానికి చెందిన వీరారెడ్డి, బచ్చుగూడ గ్రామానికి చెందిన కిష్టమ్మ లబ్ధిదారులకు జిన్నారం మండలం సొలక్ పల్లి గ్రామంలో చెక్కులు పంపిణీ చేశారు.

## అడిక్మెట్ సివరేజ్ విభాగంలో సిబ్బంది కొరత

- విధుల్లో సివరేజ్ ఇన్స్పెక్టర్, ఇద్దరు కార్మికులే
- సకాలంలో మురుగు సమస్యలు పరిష్కారం కాక ప్రజల అవస్థలు

**అంబర్ పేట, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** వాటర్ వర్క్స్ సివరేజ్ బోర్డ్ అంబర్ పేట్ సబ్ డివిజన్ పరిధిలోని అడిక్ మెట్ సెక్షన్ లోని మురుగు నీటిపారుదల విభాగంలో తగినంత మంది సిబ్బందిని నియమించడంలో జలమండలి ఉన్నతాధికారులు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో సెక్షన్ పరిధిలోని బస్తీలలో మురుగునీటి సమస్యలు సకాలంలో పరిష్కారానికి నోచుకోక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం లక్షన్నర వరకు జనాభా కలిగిన ఈ సెక్షన్ పరిధిలో దాదాపు 5వేల పైచిలుకు మురుగు కనెక్షన్లు ఉన్నాయి. ఈ సెక్షన్ పరిధిలోని బస్తీలు చిన్న చిన్న సందుల్లో ఉండడం, పురాతన డ్రైనేజీ వ్యవస్థ కొనసాగుతుండడంతో తరచూ మురుగు సమస్యలు తలెత్తుతూ పౌరుల నుండి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. అయితే ఈ సెక్షన్ పరిధిలో



మురుగునీటిపారుదల విభాగంలో ఒక సివరేజ్ ఇన్స్పెక్టర్, ఇద్దరు కార్మికులు పనిచేస్తుండడంతో, వారు అన్ని ఫిర్యాదులను సకాలంలో అటెండ్ కాలేని పరిస్థితి నెలకొంది. గతంలో ఈ సెక్షన్ లో పనిచేసిన కిష్టయ్య అనే కార్మికుడు రిటైర్డ్ కావడం, మరో కార్మికుడు శ్రీనివాస్ వేరే సబ్ డివిజన్ కు బదిలీపై వెళ్లడంతో ఉన్న ఇద్దరు కార్మికులు మాత్రమే మురుగు సమస్యలను పరిష్కరించాల్సి వస్తుంది. ప్రధానంగా ఈ సెక్షన్ లోని పలు బస్తీలు ఇరుకు సందుల్లో ఉండడం, అక్కడికి ఎయిర్ టెక్ మిషన్లు రాలేని పరిస్థితులు ఉన్నాయి. అక్కడికి ఉన్న కార్మికులే వెళ్లి మురుగు సమస్యలను పరిష్కరించాల్సి వస్తుంది. ప్రతిరోజు పదుల సంఖ్యలో మురుగు ఫిర్యాదులు వస్తుండడం,అవి సకాలంలో పరిష్కారానికి నోచుకోవడం లేదు. దీంతో సెక్షన్ ప్రజలు మురుగు సమస్యలతో రోజుల తరబడి అవస్థలు పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. అయితే ఈ సెక్షన్ లోని మురుగునీటి పారుదల విభాగంలో మరి కొంతమంది సిబ్బందిని నియమించాలని సబ్ డివిజన్ అధికారులు సైతం ఉన్నతాధికారులకు విన్నవించినట్లు తెలిసింది. ఇప్పటికైనా జలమండలి ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

## సీఐ సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలిపిన మహేష్




**మేడ్చల్, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ మేడ్చల్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అద్దాని సత్యనారాయణ ను మేడ్చల్ పోలీస్ స్టేషన్ లో కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ మేడ్చల్ మున్సిపాలిటీ మేడ్చల్ మండలం పరిధిలో జాతీయ భావజాలం,శాంతి భద్రతలు,లా అండ్ ఆర్డర్ విధుల్లో అంకితభావం,నిజాయితీపరులు,ప్రజలకు న్యాయం చేయటంలో నిరంతరం సామాన్యులకు సైతం నిత్యం అందుబాటులో ఉండే శ్రేయోభిలాషులు సీఐ సత్యనారాయణ అని గుర్తుచేసుకుంటూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,ఉద్యోగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగడానికి ఆ భగవంతుని ప్రార్థిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి,మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ,మేడ్చల్ మున్సిపాలిటీ ఎస్ సి సెల్ అధ్యక్షులు దండు శ్రీకాంత్ యువ నాయకులు కౌడే సాయినాథ్ కురుమ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి ఆధ్వర్యంలో ఛలో రాజ్ భవన్

**మేడిపల్లి, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** అమెరికాలో గౌతమ్ ఆధాని పై ఆర్థిక అవకతవకలు, నేరారోపణలు, అవినీతి, మోసం, మని లాండరింగ్ లాంటి ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో మణిపూర్ లో జరిగిన అల్లర్లు, విధ్వంసాలపై మోడీ సర్కార్ స్పందించక పోవడంతో మోడీ వైఖరిని ఖండిస్తూ ఏఐసిసి పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఛలో రాజ్ భవన్' కార్యక్రమం విజయవంతంగా ముగిసినది. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో నిర్వహించిన నిరసన ర్యాలీ నెక్లెస్ రోడ్‌లోని ఇందిరా గాంధీ విగ్రహం నుంచి రాజ్ భవన్ వరకు సాగింది. ఈ నిరసనకు మద్దతుగా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు



పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ ఆధ్వర్యంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి అధ్యక్షతన పీర్జాదిగూడ నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో చలో రాజ్ భవన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, పీర్జాదిగూడ మహిళా అధ్యక్షురాలు శ్రీలత నాయక్, ఉపాధ్యక్షులు మహ్మద్ మజర్, వెంకటేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిరాం గౌడ్, సీనియర్ నాయకులు మహేష్, శ్యామ్, సాయి రెడ్డి, పఠాన్, మహేశ్వరప్ప, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు శారదా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి జూపల్లిని కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే



జగిత్యాల, డిసెంబర్ 18 (నిఘా న్యూస్): జగిత్యాల నియోజకవర్గానికి టూరిజం ప్రాజెక్ట్ మంజూరు చేయాలని, జగిత్యాల అర్బన్ మండలం అంబారీ పెట్ లో నగర వన్ ప్రాజెక్ట్, బీర్ పూర్ మండల రోళ్ళ వాగు ప్రాజెక్ట్ ను, పర్యాటకంగం అభివృద్ధి చేసే విధంగా నిదులు మంజూరు చేయాలని కోరిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. సానుకూలంగా స్పందించిన మంత్రి టూరిజం ప్రాజెక్ట్, నిధుల మంజూరుకు హామీ ఇచ్చారని తెలిపారు.

## దశల వారిగా మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

### మున్సిపల్ చైర్ పర్సన్ పండుగల జయశ్రీ



అబ్దుల్లపూర్ మెట్, డిసెంబర్ 18 (నిఘా న్యూస్): మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లోని కాలనీలకు మౌలిక సదుపాయాలు కల్పించి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ పండుగల జయశ్రీ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు వెంకటేశ్వర కాలనీలో రూ.37 లక్షలతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు స్థానిక వార్డు కౌన్సిలర్ కందాడ అనుపమతో కలిసి కొబ్బరికాయ కొట్టి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో మౌలిక సదుపాయాలు కల్పించి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి కమిషనర్ ఎస్.రవీందర్ రెడ్డి, కౌన్సిలర్ లు కాలనీ వాసులు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలి




బాలాపూర్, డిసెంబర్ 18 (నిఘా న్యూస్): ఉచిత వైద్య శిబిరాలను అందరూ వినియోగించుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలను శంకర్ రెడ్డి అన్నారు. బుదవారం మీర్పేట్ కార్పొరేషన్ లోని ఎస్.ఎల్.ఎన్.ఎస్.కాలనీలో కార్పొరేటర్ ఎడ్ల మల్లేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగి మెడికల్ క్యాంప్ ను ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చి వైద్య శిబిరాలు పేదలకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. కార్యక్రమములో నాయకులు చెవ్వ శ్రవణ్ కుమార్, విజయకుమార్, రాజేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వృద్దులు దుప్పట్ల పంపిణీ: డా.ఎర్రం



బాలాపూర్, డిసెంబర్ 18 (నిఘా న్యూస్): నల్గొండ జిల్లా మాల్ గ్రామంలో శ్రీ హస్తిన మహిళా మండలి వ్యవస్థాపక అధ్యక్షురాలు డా.ఏర్రం పూర్ణశాంతి గుప్తా నిరాశ్రయులు, వృద్దులు, కుష్టురోగ వ్యాధి గ్రస్తులకు కంబళ్లు, పౌష్టికాహారం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాల్ గ్రామంలో కొందరి అభ్యర్థన మేరకు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. చలి తీవ్రత పెరుగుతున్న ఈ తరుణంలో అభాగ్యులు బాదపడకూడదని అన్నారు. కొందరి దాతల సహకారంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నమని తెలిపారు.

## దమ్మపేటలో విద్యార్థుల యాంటీ డ్రగ్స్ ర్యాలీ



దమ్మపేట, డిసెంబర్ 18 (నిఘా న్యూస్): దమ్మపేట పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో దమ్మపేట జడ్పిహెచ్ఎస్ స్కూలు విద్యార్థులతో కలిసి యాంటీ డ్రగ్స్ ర్యాలీ నిర్వహించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు ఎవరూ బానిసలు కావొద్దంటూ విద్యార్థులు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సాయికిషోర్ రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా గంజాయి సేవిస్తున్నారని కానీ ,గంజాయి రవాణా, విక్రయిస్తున్న సమాచారం ఉంటే వెంటనే దమ్మపేట పోలీస్ స్టేషన్ నందు తెలియజేయలనీ కోరారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది ,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


# అధికారుల్లో అవినీతి తగ్గడం లేదు

- గత పాలన అలవాట్లను వదలకపోతే చర్యలు తప్పవు
- ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి హెచ్చరిక



ప్రొద్దుటూరు, డిసెంబర్ 18 (నిఘా న్యూస్): నిబంధనలు పాటించని పక్షంలో మద్యం షాపుల పై చర్యలు తప్పవని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మద్యం దుకాణాల వారు కూడా ప్రభుత్వ నిబంధనలు పాటించి తీరాలని సూచించారు. నిబంధనల ప్రకారమే షాపులు తెరవడం, మూయడం చేయాలని, నిబంధనలు పాటిస్తే అధికారుల ఒత్తిడి వుండదని వివరించారు. ప్రభుత్వ అధికారులు నిజాయితీగా వ్యవహరించాలని, ప్రభుత్వ ఉద్యోగస్తులు అందరూ పేద ప్రజల కోసం కృషి చేయాలని, ప్రజలకు సేవచేసేందుకే ప్రభుత్వం ఉద్యోగస్తులకు జీతాలు ఇస్తోందని వివరించారు. తాను అవినీతి నిరోధించేందుకు కృషి చేస్తున్నానని, పలువురు అధికారులు సహకరించడం లేదని విమర్శించారు. ప్రజాప్రతినిధులు కూడా ఎన్నికలలో డబ్బు ఖర్చు చేసి గెలిచిన వారే అని కానీ వారు కూడా ప్రస్తుతం దాదాపు నిజాయితీగానే వున్నారని, కేవలం ప్రభుత్వం తరపున విధులు నిర్వహించాల్సిన అధికారులు నిజాయితీని విస్మరించడం సరైన పద్ధతి కాదన్నారు. ఇంకా గత ప్రభుత్వ పోకడలను వీడకపోతే మూల్యం చెల్లించక తప్పదన్నారు. గత ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ సానుభూతి పరుల, సామాన్య ప్రజల భూములను కాజేసిన వారికి న్యాయం చేసేందుకు రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తుందని, గత ప్రభుత్వ అప్పుల వలనే అమలులో జాప్యం జరుగుతోందని వివరించారు. ప్రభుత్వం చెప్పని హామీలైన రోడ్ల మరమ్మత్తులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టిందని గుర్తు చేశారు. త్వరలో ఏపీకి పరిశ్రమలు వచ్చేందుకు నిబంధనలు సరళీకృతం చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఇంచార్జ్ ఛైర్మన్ వి.ఎస్.ముక్తియార్, మాజీ కౌన్సిలర్ ఎర్రన్న, టిడిపి నాయకులు ఖలీల్, జనసేన పార్టీ నాయకులు జిలానీబాష పాల్గొన్నారు.

## రాజ్ భవన్ ముట్టడికి భువనగిరి కాంగ్రెస్ నేతలు

భువనగిరి, డిసెంబర్ 18 (నిఘా న్యూస్): ప్రధాని అదానీ ఒక్కటై ప్రపంచ వేదిక పై భారత ప్రతిష్ఠను దిగజార్చుతున్నారని భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ధ్వజమెత్తారు. దేశ ఔన్నత్యానికి సమున్నత వారసత్వమైన కాంగ్రెస్ పార్టీ దేశానికి పూర్వ ప్రతిష్ఠ కోసం కొట్లాడుతోందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశ వ్యాప్తంగా కొట్లాది మంది కాంగ్రెస్ సైనికులు ఈ దేశ ప్రతిష్ఠకు పహారాకాయాల్సిన సందర్భం ఇది అన్నారు. ఈ విషయాన్ని ఎలుగెత్తి చాటుతూ అదానీ కుంభకోణాలపై జేపీసీ వేయాలన్న డిమాండ్ తో బుధవారం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమానికి భువనగిరి నుండి బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో రాజ్ భవన్ కు మార్చ్ ఫాస్ట్ చేయడం జరిగింది. దేశ ప్రజల సొమ్మును అతని పార్టీ స్లీపింగ్ పార్టనర్లు అయిన ఆదాని అంబానీలకు దారదత్తం చేస్తున్నాడని భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ జహంగీర్ ఆరోపించారు. ఈ ర్యాలీలో హైదరాబాద్ రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శి,హేరేకర్ శ్రీనివాస్,ఎండి కరీం,ఎండి పసియుద్దీన్, వనం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఛలో రాజ్ భవన్ ర్యాలీ

### మెదక్ కాంగ్రెస్ నేత నీలం మదు ముదిరాజ్ డిమాండ్



సంగారెడ్డి, డిసెంబర్ 18 (నిఘా న్యూస్): అదానీ గ్రూప్ ఆర్థిక అవకతవకలపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీకి నీలం మధు ముదిరాజ్ నేతృత్వంలో "ఛలో రాజ్ భవన్" బయలు దేరారు. చిట్కుల్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీకి వందలాది వాహనాలు, కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా తరలివ చ్చారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ, అదానీ పై వచ్చే అవినీతి ఆరోపణలతో దేశ ఆర్థిక సంపదను దోచుకున్నట్లు స్పష్టం చేస్తున్నాయని పేర్కొన్నారు.అదాని అక్రమాల పై పార్లమెంటరీ జాయింట్ కమిటీ (జేపీసీ) నియమించి విచారణ జరపాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. అమెరికాలో గౌతమ్ అదానీ పై వచ్చిన ఆర్థిక అవకతవకల నివేదికల వల్ల భారతదేశం అంతర్జాతీయ వ్యాపార మరియు ఆర్థిక రంగాలలో పరువు నష్టం వాటిల్లిందని నిల%శీ% మదు ముదిరాజ్ పేర్కొన్నారు. అవినీతి, మోసం, మనీ లాండరింగ్, మార్కెట్ మనిప్యులేషన్ వంటి అంశాలు దేశ ప్రతిష్టను భారీగా దెబ్బతీశాయని తెలిపారు.మణిపూర్ అల్లర్ల గురించి మాట్లాడుతూ, ఆ ఘర్షణల తర్వాత మోదీ ఇప్పటికీ అక్కడకు వెళ్లలేదని విమర్శించారు. దీనివల్ల కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు స్పష్టమయ్యాయని తెలిపారు.ఈ ర్యాలీలో తెలంగాణ కాంగ్రెస్ నేతలు టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ దీపా దాస్ మున్షి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఇందిరాగాంధీ విగ్రహం నుంచి రాజ్ భవన్ వరకు భారీ జన సమీకరణతో వచ్చారన్నారు.కేంద్ర బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ, న్యాయం, పారదర్శకత కోసం పోరాటం కొనసాగిస్తామని కాంగ్రెస్ నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## పాకాల మీదుగా విజయవాడకు సూపర్ లగ్జరీ బస్సు




చంద్రగిరి, డిసెంబర్ 18 (నిఘా న్యూస్): తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల మీదుగా విజయవాడకు నూతన ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు సర్వీసును బుధవారం ప్రారంభించారు. పుంగనూరు నుంచి సాయంత్రం ఐదున్నర గంటలకు బయలుదేరి పాకాల మీదుగా ఏడు గంటలకు చేరుకుని,తిరుపతి మీదుగా విజయవాడకు ఉదయం ఆరు గంటలకు వెళుతుందని అన్నారు.పుంగనూరు డిపో మేనేజర్ సుధాకరయ్య ఆధ్వర్యంలో విజయవాడకు పాకాల మీదుగా బస్సును ప్రారంభించారు. అదేవిధంగా పాకాలకు వచ్చిన సూపర్ లగ్జరీ బస్సును పాకాల ఆర్టీసీ బస్టాండ్ లో కంట్రోలర్ రవిచంద్ర పూజా కార్యక్రమాలు చేసి శ్రీకారం చుట్టారు.తిరిగి మరల అదే రోజు సాయంత్రం 07:45 నిమిషాలకు విజయవాడ నుండి బయలుదేరి పాకాలకు ఉదయం ఆరు గంటల చేరుకొని,పుంగనూరుకు 07:45 నిమిషాలకు చేరుకుంటుందని తెలిపారు.ఈ బస్సు సర్వీస్ కు ఆన్ లైన్ లో రిజర్వేషన్ సౌకర్యం ఉన్నదని,ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి,మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సిపిఐ ఆవిర్భావ దినోత్సవ సభను జయప్రదం చేయండి

- భక్త రామదాసు కళాక్షేత్రంలో సభ
- సిపిఐ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి చండి సురేష్




ఖమ్మం, డిసెంబర్ 18 (నిఘా న్యూస్): భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 26న ఖమ్మంలో ఆవిర్భావ సభను "నిర్వహిస్తున్నామని సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ విజ్ఞప్తి చేశారు.సిపిఐ ప్రజాసంఘాల సంయుక్త సమావేశం యర్రాబాబు అధ్యక్షతన బుధవారం స్థానిక గిరి ప్రసాద్ భవన్ లో జరిగింది. సమావేశంలో దండి సురేష్ మాట్లాడుతూ డిసెంబర్ 26కు పార్టీ ఆవిర్భావించి 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100 వ సంవత్సరంలోకి అడుగిడనుందని ఈ సందర్భంగా రెడ్ షర్ట్ వాలంటీర్లు 100 మంది అరుణ పతాకాన్ని చేబూని ముందు వరుసలో ఉంటారని ఆ తర్వాత కోలాట,డప్పు దళాలు ఆ తర్వాత కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలతో ప్రదర్శన సాగుతుందని సురేష్ తెలిపారు.భక్త రామదాసు కళాక్షేత్రం వరకు ప్రదర్శన సాగుతుందని ప్రదర్శన అనంతరం సభ జరుగుతుందన్నారు.ఈ సభకు సిపిఐ జాతీయ నాయకులు హాజరుకానున్నారని సురేష్ తెలిపారు.100 ఏళ్ల సుదీర్ఘ చరిత్రలో ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు పార్టీకి ఒక ప్రత్యేకత ఉందని ఇక్కడ భూ పోరాటాలు,సాయుధ తెలంగాణ పోరాటం తదనంతరం జరిగిన అనేక పోరాటాలకు సిపిఐ నేతృత్వం వహించిందన్నారు.కమ్యూనిస్టు పార్టీ సుదీర్ఘ ఉద్యమ చరిత్రలో ప్రతి పల్లె పాలు పంచుకుందని కమ్యూనిస్టు పార్టీ చరిత్రలో ప్రతి పల్లెకు ఓ స్థానం ఉందని సురేష్ తెలిపారు. ఆవిర్భావ దినోత్సవాలు ఏడాది పొడవునా నిర్వహించి ప్రతి ఘట్టాన్ని నేటి తరానికి తెలియజేయడంతో పాటు కార్యకర్తలను భవిష్యత్తు పోరాటాలకు కార్యకర్తలను కార్యోన్ముఖులను చేయాలన్నారు. ప్రజా సంఘాలు ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని సురేష్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి భాగం హేమంతరావు,ప్రజా సంఘాల నాయకులు కొండపర్తి గోవిందరావు, మహ్మద్ సలాం,పోటు కళావతి,తాటి వెంకటేశ్వరరావు, రామాంజ నేయులు, పగడాల మల్లేష్, నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## యువత వ్యాపార రంగంలో రాణించాలి

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




కాప్రా, డిసెంబర్ 18 (నిఘా న్యూస్): వ్యాపార రంగంలో యువత రాణించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధ వారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ లో నూతనంగా ఏర్పాటు చేసిన యూరో డ్రైవ్ ఇన్ మోర్ ను ఏ ఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష రెడ్డితో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, రాహుల్, తిలక్ యాదవ్ , వివేక్ యాదవ్ సందీప్ రవి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు పిఎంసి మేయర్ శంకుస్థాపనలు



మేడిపల్లి, డిసెంబర్ 18 (నిఘా న్యూస్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2, 3, 5, 6, 14 వార్డ్ లలో డ్రైనేజీ, సిసి రోడ్లు అభివృద్ధి పనులకు మేయర్ అమర్ సింగ్ శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రష్ యాదవ్, మాజీ శాసనసభ్యులు మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, కమిషనర్, డిఈ, స్థానిక కార్పొరేటర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ డివిజన్ లోని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, పీర్జాదిగూడ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళ నాయకురాలు, డివిజన్ సీనియర్ నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మడేలేశ్వర ఆలయంలో అయ్యప్ప పడిపూజ



వరంగల్, డిసెంబర్ 18 (నిఘా న్యూస్): వరంగల్ నగరంలో గల రంగసాయిపేట 43వ డివిజన్ లో ని బెస్తం చెరువు దగ్గర గల రజక కుల ఇలవేల్పు అయిన శ్రీ మడేలేశ్వర దేవస్థానంలో బుధవారం అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు. పడిపూజ వెళిదే ప్రదీప్ శాస్త్రి నేతృత్వంలో వేదమంత్రాలతో అభిషేకాలు పడిపూజ కార్యక్రమాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. అత్యంత విశిష్ట కలిగినటువంటి అయ్యప్ప మహా పడిపూజను తిలకించేందుకు రంగసాయిపేట నాయుడు పెట్రోల్ బంక్ సత్యసాయి నగర్ తిమ్మాపూర్ లక్ష్మీపురం మామునూరు తదితర ప్రాంతాలనుంచి అయ్యప్ప స్వాములు భక్తులు అధిక సంఖ్యలో హాజరై పడిపూజ కార్యక్రమాన్ని తిలకించారు. ఈ సందర్భంగా గురుస్వామి నల్ల తీగల వెంకటేశ్వర్లు, చపతి రాజు కత్తెర పెల్లి వేణు మునుకుంట్ల ఆగయ్య బజ్జూరి సుధాకర్ మునుకుంట్ల కుమార్ పున్నం వెంకటేశ్వర్ గురు స్వాముల ఆధ్వర్యంలో పడిపూజ కార్యక్రమం నిర్వహించారు.

## భద్రకాళి సేవలో నగర మున్సిపల్ కమిషనర్



వరంగల్, డిసెంబర్ 18 (నిఘా న్యూస్): వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని బుధవారం వరంగల్ మున్సిపల్ కమీషనర్ అశ్విని తానాజీ వాకడే కుటుంబ సమేతంగా సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన మున్సిపల్ కమీషనర్ కి ఆలయ ప్రధానార్చకులు శేషు, పర్యవేక్షకులు అద్దంకి విజయ్కుమార్, అర్చకులు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఆదిశంకరాచార్యులను, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పూజానంతరం ఆలయ మహా మండపంలో అర్చకులు, వేదపండితులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేష వస్త్రాలు బహూకరించి ప్రసాదములు అందజేశారు.

# ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

- అసెంబ్లీకి ఆటో డ్రైవర్ల డ్రెస్ లో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు హాజరు..?
- ఆటో డ్రైవర్ల జీవితాలను మెరుగుపరిచేందుకు
- బిఆర్ఎస్ కట్టు బడి ఉంది
- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ డిమాండ్



**సంగారెడ్డి, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ డిమాండ్ చేశారు. బుధవారం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఆటో డ్రైవర్ల కష్టాలను అసెబ్లి దృష్టికి తేవడం కోసం ఆటో డ్రైవర్ వేషంలో అసెంబ్లీ సమావేశానికి హాజరయ్యారు. ఈ సంధర్భంగా స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న క్లిష్టమైన సవాళ్లను సభకు దృష్టికి తెచ్చారు. వెంటనే ప్రాధాన్యతనిచ్చి సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఆటో డ్రైవర్లు పేదరికం, నిరుద్యోగం, తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. పెరుగుతున్న డీజిల్ ధరలు కఠినమైన రవాణా శాఖ నిబంధనలు, అధిక బీమా ప్రీమియం చెల్లింపులు వారి జీవన పరిస్థితులను మరింత దిగజార్చాయన్నారు. ఆర్థిక సవాళ్లను తట్టుకోలేక కొందరు డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకొట్టున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్ల సంక్షేమంపై చర్చించేందుకు బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీలో ప్రత్యేక వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం ఆలోచనా రహితమైన చర్యలతో ఆటో డ్రైవర్ల జీవితాలు ప్రశ్నార్థకంగా మరుతున్నయని ఆవేదనను వ్యక్తం చేశారు. వెంటనే ఆటో డ్రైవర్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు, వార్షిక ఆర్థిక సహాయం 12 వేలు అందించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలుకు చర్యలు చేయాలని పార్టీ డిమాండ్ చేశారు.కాంగ్రెస్ మేనిఫెస్టో హామీలను నెరవేర్చడంలో విఫలమైందని నేటికీ ఒక్క హామీని నెరవేర్చలేదని తెలిపారు. ఆటో డ్రైవర్ల సమస్యల సత్వర పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ లో సభ్యులు పట్టు బట్టారు.ఆటోడ్రైవర్లకు ఆర్థికసాయం కేవలం ఎన్నికల వాగ్దానంగా మిగిలిపోకుండా వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాల్లో బి అర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## బుద్ధుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**లోకేశ్వరం, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** మండలం లోని మహాగం గ్రామం లోని వెంకట్ రావు పటేల్ తమ్ముడు బాలాజీ పటేల్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న భోస్లే నారాయణ్ రావు పటేల్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ముధోల్ నివాసానికి చేరుకొని కుటుంభ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.బాలాజీ పటేల్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. పరామర్శించిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శంకర్ చేంద్రే, మాజీ ఎంపీపీ చంద్రకాంత్, మాజీ ఎంపీపీ రాంచెంధర్ రెడ్డి,మాజీ సర్పంచ్ చిన్నాన,చాకటి దేవన్న, కుబీర్ మండలం ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ జాడే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అంటేనే త్యాగాలు పోరాటాలు

### ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి: సంగిశెట్టి క్రిస్టఫర్



**భువనగిరి, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రం అంటేనే త్యాగాలు పోరాటాలు మరి అలాంటి పోరాటాలు త్యాగాలు చేసిన త్యాగధనులను నేటి వరకు గుర్తించకపోవడం దుర్మార్గమని గుర్తించడంలో ఎందుకు ఆలస్యం జరుగుతుందని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు అనేకమంది త్యాగదనులు పోలీసుల చేతుల లాఠీ దెబ్బతిని చేతులు విరిగి కాళ్ళు విరిగి జైలు జీవితం గడిపి నష్టపోయారని అలాంటి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారులను ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను 250 గజాలు ఇంటి స్థలం 25 వేల రూపాయల పెన్షన్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి మాట నిలబెట్టుకోవాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## అమిత్ షా బేషరతుగా క్షమాపణ చెప్పాలి: డా.పిట్ట వరప్రసాద్



**గోకవరం, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** భారత స్వాతంత్ర సంగ్రామం లో గాని, భారత దేశ నిర్మాణంలో గాని, భారత రాజ్యాంగ ఏర్పాటులో గాని,లేనటువంటి ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు మోదీ, అమిత్ షా జోడి ఈ దేశాన్ని పరిపాలించడం మన దౌర్భాగ్యం. అని మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని అత్యుత్సాహంతో, భారత రాజ్యాంగాని అపహాస్యం చేయడానికి పార్లమెంట్లో అమిత్ షా మాట్లాడిన, మాటలు అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలను రిపబ్లికన్ పార్టీ అఫ్ ఇండియా (అంబేద్కర్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పిట్టా వర ప్రసాద్ తీవ్రంగా ఖండించారు. అమిత్ షా బేషరతుగా ఈ దేశ ప్రజలకు, అంబేద్కర్ కు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## సంకష్టహర చతుర్థి సందర్భంగా విశేష పూజలు



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** స్థానిక వైఎంఆర్ కాలనీలోని అవధూత దత్త పీఠం వారి శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానంలో సంకష్టహర చతుర్థి సందర్భంగా బుధవారం విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని ఉపాలయంలో వున్న గణపతి మూల విరాట్టుకి ప్రత్యేక గోక్షీర, పంచామృత అభిషేకాలు, విశేష పుష్పాలంకరణ, పూజలు, గణపతి, సుబ్రహ్మణ్య, నవగ్రహ హెూమాలు, పూర్ణాహుతి, అనంతరం శ్రీ గణపతి స్వామివారికి అర్చన, వ్రతము హారతులు, మహా నివేదనం నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకున్న ప్రజలకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఆదివాసులకు దుప్పట్ల పంపిణీ

### సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ కొనకళ్ల సుధారాణి



**అశ్వరావుపేట, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** చలిస్తున్న మనుషులకు చలిగాలులకు వణికి పోతున్న తనువులకు వెచ్చని ఆస్వాదనను అందించారు సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ కొనకళ్ల సుధారాణి. ప్రస్తుతం చలి గాలులు విపరీతంగా వీయడం. వాటి వల్ల ఆదివాసి ప్రజలు ఇబ్బంది పడటం. అనారోగ్యానికి గురి కావటం. ఈ విషయాలను తెలుసుకున్న ఆమె బుధవారం నేరుగా ఆదివాసీలు ఉంటున్న అశ్వారావుపేట మండలం సున్నంబట్టి ప్రాంతానికి ప్రక్కనే ఉన్న దిబ్బగూడెం వెళ్లారు. ఉదయం 5:30కు వారి ప్రాంతానికి చేరుకుని.. అక్కడ నివాసం ఉంటున్న 40 కుటుంబాలకు రగ్గులు వితరణగా అందించారు. ఆ తర్వాత వారితో మాట్లాడారు. సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తాను ఈ వితరణ కార్యక్రమాన్ని చేపట్టినట్టు ఆమె వివరించారు. అనంతరం ఆదివాసీలకు ఆరోగ్య సూచనలు చేశారు.

# బడి బయట విద్యార్థుల గుర్తింపుకు ప్రత్యేక సర్వే

- ఒక్క విద్యార్థి కూడా బడి బయట ఉండవద్దు
- 6-14 సంవత్సరాల విద్యార్థులందరూ పాఠశాలలో ఉండాలి
- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్



**సిరిసిల్ల, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** బడి బయట ఉన్న విద్యార్థుల గుర్తింపుకు ప్రత్యేక సర్వే నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా విద్యాశాఖ,కార్మిక శాఖ, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ శాఖ, పోలీసు శాఖలతో అదనపు కలెక్టర్ బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెలలో చేపట్టనున్న బడి బయటి విద్యార్థుల సర్వే పై ప్రత్యేక సూచనలు చేశారు. ప్రతి పాఠశాలలో ఒక నెల కంటే ఎక్కువగా గైరహాజరు అయిన విద్యార్థులను గుర్తించి వారిని బడి బయట విద్యార్థులుగా (ఓ ఎస్ సీ) గుర్తించాలని తెలిపారు. 15 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వయస్సు మధ్య ఉన్న విద్యార్థులు విద్యను ఆపివేస్తే వారికి ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా విద్యాభ్యాసం కొనసాగించడానికి ప్రేరేపించాలని సూచించారు. విద్యార్థులు బడికి రాకపోవడానికి గల కారణాలను తెలుసుకోవాలని, అలాగే విద్యార్థులందరినీ పాఠశాలలు ఆకర్షించే విధంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము బడిబాటి విద్యార్థుల గుర్తింపుకు సర్వే డిసెంబర్, జనవరి నెలల్లో నిర్వహించాల్సి ఉందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, అధికారులు సంబంధిత ఆవాసములో ఉండే తల్లిదండ్రులు, అంగన్వాడీ టీచర్లు,రిటైర్డ్ ఉద్యోగులు, యువజన సంఘాలు, భాగస్వాములు చేసుకోవాలని, గ్రామ పంచాయతీ కార్యదర్శులు కూడా వీరికి సహకరించాలని ఆదేశించారు. సర్వే చేపట్టే విధానం, దానికి అవసరమైన ప్రొఫార్మాలను, సూచనలను జిల్లా విద్యాశాఖ అధికారి ఈ సమావేశంలో ఇతర అధికారులకు తెలియజేశారు. ఇటుక బట్టి ప్రాంతాలను, పని ఆవాసాలను, వలస వచ్చే కార్మికులు ఎక్కువగా ఉండే ప్రదేశాలను గుర్తించి అక్కడ ప్రత్యేక సర్వే చేయాలని సూచించారు. గత ఏడాది దాదాపు 420 మంది గుర్తించి సమీప స్కూళ్లు, వర్క్ సైట్ స్కూల్ లలో చేర్పించామని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మికులను విద్య వైపు ప్రొత్సహించాలి




**చంద్రగిరి, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలంలో ఏ.పి సిఐడి డాక్టర్ రవిశంకర్,అడిషనల్ డీజీపీ ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్ లేబర్ డిపార్ట్మెంట్ ఉత్తర్వులు మేరకు చిత్తూరు జిల్లా ఇంచార్జి ఆఫీసర్,సహాయ కార్మిక కమిషనర్ ఓంకార్ రావు సూచన మేరకు బుధవారం లేబర్ ఆఫీసర్ ఆనంద్ బాబు,గ్రేట్ విజన్ సొసైటీ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జి.వి.సుబ్రహ్మణ్యం బాబు,మండల విద్యాశాఖ అధికారులు బాబ్జి,లింగయ్య,ఐసిడిఎస్ సూపర్వైజర్లు,పోలీస్ శాఖ వారి సమక్షంలో బాల కార్మికుల నిర్మూలన ఆపరేషన్ స్వేచ్ఛ స్పేస్-4 అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా లేబర్ ఆఫీసర్ ఆనందబాబు,విద్యాశాఖ మండల అధికారులు బాబ్జి,విజన్ సొసైటీ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జి.వి.సుబ్రహ్మణ్యం బాబు మాట్లాడుతూ బాలకార్మిక నిర్మూలన ఆపరేషన్ స్వేచ్ఛ పేస్-4 కార్యక్రమం పాకాల పుర వీదులలో విస్తృతంగా నిర్వహించడం జరిగిందని అన్నారు.బాల కార్మికుల గురించి అవగాహన కల్పించడం, వారిని రక్షించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని తెలియజేసారు.మండలం లోని వివిధ ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించామని పేర్కొన్నారు.బాల కార్మికులుగా పనిచేస్తున్న పిల్లలను గుర్తించి వారిని పాఠశాలలకు చేర్చేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.బాల కార్మిక నిర్మూలన కోసం ప్రజలందరూ కలిసి పని చేయాలని కోరారు.బాల కార్మికులు 1981 చట్ట ప్రకారము ప్రమాదకర, సాధారణ వృత్తుల్లో పనిచేయ కూడదని,నేరమని తెలియజేశారు.చిన్నపిల్లలను పనిలో పెట్టుకున్న యజమానులకు తీవ్రమైన శిక్షలు ఉంటాయని తెలిపినారు.అంతే గాక బాల కార్మిక వ్యవస్థ నుండి పిల్లలను విద్య వైపు ప్రొత్సహించాలని అన్నారు.ఎవరైనా 18 సంవత్సరాల లోపల పిల్లలు చదువుకోడానికి ఇబ్బంది పడుతున్న వారిని మా సంస్థ ద్వారా వారికి విద్య,వైద్యముతో పాటు సకలము చూసుకుంటామని తెలిపారు.పునరావాసము నిరాధారణకు గురైన పిల్లలు ఎవరైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.

# తుడా టవర్స్ నిర్మాణ పనులను పరిశీలించిన మౌర్య



**తిరుపతి, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) ఆధ్వర్యంలో రాయల చెరువు రోడ్డు లో నిర్మిస్తున్న తుడా టవర్స్ నిర్మాణ పనులను తుడా ఉపాధ్యక్షులు, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పరిశీలించారు. బుధవారం నగరంలోని రాయల్ చెరువు రోడ్ లో నిర్మిస్తున్న తుడా టవర్స్ ని ఇంజినీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. అనంతరం తుడా కార్యాలయంలో అధికారులతో సమావేశమై సమీక్షించారు.తుడా టవర్స్ లో కల్పిస్తున్న వసతులు,ఇప్పటివరకు జరిగిన పనుల వివరాలను అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు మౌర్య మాట్లాడుతూ తుడా టవర్స్ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పనుల్లో వేగం పెంచాలని అన్నారు. తుడా టవర్స్ వివరాలు తెలుపుతూ సిద్ధం చేసిన బ్రోచర్లను అందించాలని అన్నారు. టవర్స్ లో వినియోగించనున్న మెటీరియల్స్, పెయింట్లను స్వయంగా పరిశీలించి అధికారులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. పనులు ఆలస్యం అవుతున్నాయని, త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఫిబ్రవరి లో వేలం నిర్వహించేలా జనవరి నెలాఖరులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఉపాధ్యక్షులవెంటసెక్రటరీవెంకటనారాయణ, సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, ఈఈ రవీంద్ర, డి.ఈ.భాషా, ఏ.ఈ.షణ్ముగం, కె.పి.సి సంస్థ ఈ.డి.సుశీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో వ్యక్తి దారుణ హత్య

## దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు





**వేములవాడ, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో దారుణ హత్య జరిగింది. నూకలమర్రి గ్రామానికి చెందిన రషీద్ (35) అనే వ్యక్తిని గుర్తు తెలియని దుండగులు కోనయ్యపల్లి రహదారిలో హెూండా యాక్టివా షోరూం పక్కనే కత్తులతో విచక్షణా రహితంగా నరికి చంపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, రషీద్ తలతో పాటు పలు చోట్ల దాడి గాట్లు ఉన్నాయని సమాచారం. హత్య చాలా పాశవికంగా జరిగిందని పోలీసులు తెలిపారు. మృతుడి మృతదేహాన్ని వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించి, పోస్టుమార్టం నిమిత్తం సిద్ధం చేశారు. మృతునికి భార్య సిరిన్, ఒక కుమారుడు, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. దారుణ హత్య నేపథ్యంలో కుటుం బం కన్నీటి పర్యంతమవు తూ తీవ్ర విషాదంలో మునిగిపోయింది. రషీద్ గంగాధరలో డాక్యుమెంట్ రైటర్గా పని చేస్తూ జీవనో పాధి పొందుతున్నాడు. గుర్తు తెలియని వ్యక్తులు ఈ హత్యకు పాల్పడినట్టు అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులు కేసు నమోదు చేశారు. ఘటనా స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించేందుకు కసరత్తు చేస్తున్నారు. హత్యకు గల కారణాలపై దర్యాప్తు ముమ్మరం చేసి నిందితులను త్వరగా గుర్తించి పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

## గోల్డెన్ ఓక్ పాఠశాలలో వార్షిక స్పోర్ట్స్ మీట్



**వరంగల్, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని గోల్డెన్ ఓక్ స్కూల్, కాపువాడ, వార్షిక స్పోర్ట్స్ మీట్ ప్రారంభోత్సవ వేడుకలను బుధవారం ప్రారంభించారు. అతిథులకు గార్డ్ ఆఫ్ హానర్తో కార్యక్రమం ప్రారంభించి స్కూల్ ఒలింపిక్ జాతీయ జండా వందనం చేశారు. పాఠశాలలోని స్పోర్ట్స్ విభాగాల పిల్లలు ఆకట్టుకునే మార్చ్ పాస్ట్ చేసారు. ప్రిన్సిపాల్ నేతృత్వంలో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవం క్రీడాస్ఫూర్తిని, క్రమశిక్షణను చాటిచెప్పింది. ఉత్కంఠ భరితమైన ప్రదర్శనలు, పోటీలకు నాంది పలుకుతూ బెలూన్లను విడుదల చేయడం ద్వారా ఛైర్మన్ స్పోర్ట్స్ మీట్ ని లాంఛనంగా ప్రారంభించారు.విద్యార్థులు తమ అద్భుత ప్రదర్శనలతో ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. ఈ సందర్భంగా సభాపతి గంట రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో చదువుతో పాటు క్రీడలకు సమానమైన ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని, చురుకుగా ఉండాలని, క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. గౌరవ అతిథులు విద్యార్థుల మధ్య టగ్-ఆఫ్-వార్ తో కార్యక్రమాన్ని ముగించారు.



**పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మొదటి డివిజన్ కమలానగర్ కాలనీ యందు హరిహర సేవ సమితి అంజి గురు స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు సామల సాయిలు, రఘు వీర్ సింగ్, కాలనీ అధ్యక్షులు సామల నర్సింహా, శ్రీనివాస్ రెడ్డి, కందుకూరి ఆంజనేయులు, రవీందర్ రెడ్డి, శ్రీశైలం, రమేష్ బాబు, మురరి లాల్, మహిళలు, అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.**

*-పీర్జాదిగూడ, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):*



**రాష్ట్ర బిఆర్ఎస్ నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్ గురు స్వామి (17వ పడి) ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి న్యూ నల్లకుంట స్ట్రీట్ నెంబర్ 8 లో శ్రీ అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ కన్నుల పండువగా జరిగింది. ఆచార్య ఆత్రేయ చేతుల మీదుగా జరిగిన ఈ పడిపూజ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు,భక్తులు పాల్గొన్నారు. ప్రముఖ సింగర్ జడల రమేష్ ఆధ్వర్యంలో అలపించిన అయ్యప్ప గీతాలు భక్తులను అలరించాయి.**

*-అంబర్ పేట, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):*



**తెలంగాణ ఫోక్ సింగర్ శ్రుతి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. కట్నం కోసం అత్తింటి వారే హత్య చేశారని మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు. నిజామాబాద్ జిల్లా తిమ్మాపూర్ కు చెందిన శ్రుతికి సిద్దిపేట జిల్లా జగదేవ్ పూర్ మండలం పీర్లపల్లికి చెందిన కారు డ్రైవర్ దయాకర్ తో ఇన్స్టాగ్రామ్ లో పరిచయమైంది. 20 రోజుల క్రితమే వారు ప్రేమ పెళ్లి చేసుకున్నారు.**

*-హైదరాబాద్, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):*

## పంచాయతీ కార్యదర్శులు సిబ్బందికి శిక్షణ



**చంద్రగిరి, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం సర్పంచ్ లకు,పంచాయతీ కార్యదర్శులకు, వివిధ శాఖల మండల అధికారులకు,సిబ్బందికి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సాధించే విధంగా రెండు రోజు శిక్షణ కార్యక్రమం పాకాల ఎంపీడీఓఅరుణఆధ్వర్యంలోఈ.ఓ.పి.ఆర్.డిశశిరేఖ నిర్వహించారు. ఈ సందర్భంగావారుమాట్లాడుతూ మండలంలోని పంచాయతీలలో సుస్థిరాభివృద్ధి సాధించే దిశగా గ్రామపంచాయతీలు పనిచేయాలని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలకు అర్హులైన వారిని గుర్తించి వారికి ప్రయోజనం చేకూర్చేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు.ప్రతి ఒక్కరూ అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు,వివిధ శాఖల అధికారులు,సచివాలయ సిబ్బంది సర్పంచులు పాల్గొన్నారు.



## ఆటో నడుపుకుంటూ అసెంబ్లీకి వెళ్లిన ఎమ్మెల్యే బండారి

**ఉప్పల్, డిసెంబర్ 18(నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత చర్యలతో ఆటో డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం ఆటో డ్రైవర్లకు సంఘీభావంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో కలిసి ఆయన ఆటో నడుపుతూ అసెంబ్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత చర్యలతో ఆటో డ్రైవర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఉపాధి కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, వారి కుటుంబాలను ఆదుకోవాలని బి ఆర్ ఎస్ పార్టీ వాయిదా తీర్మానం ఇచ్చినట్లు తెలిపారు.కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, ఏడాదికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నాడు అక్రమమని కూల్చివేశారు...

**నేడు దగ్గరుండి కట్టించిన రెవెన్యూ అధికారులు**

**మేడిపల్లి మండలంలో**

**రెవెన్యూ అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు**





**మేడిపల్లి, డిసెంబర్ 18(నిఘా న్యూస్):** మేడిపల్లి మండలం పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని సర్వే నెంబర్ 199 ప్రభుత్వ భూమిలో కొన్ని రోజుల క్రితం అల్వాల ప్రవీణ్ అనే వ్యక్తి అక్రమ నిర్మాణం చేస్తున్నాడని ఫిర్యాదు చేయగా తహసీల్దార్ తమ సిబ్బందితో హుటాహుటిన అట్టి అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు. అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసిన కొన్ని రోజుల తరువాత కబ్జాదారుడు మళ్ళీ తిరిగి అట్టి అక్రమ కట్టడాన్ని పూర్తిచేశాడు. ఇదేంటి అని తహసీల్దార్ ని అడగగా తమకేమి తెలియదంటూ, సిబ్బందిని పంపించి కూల్చివేస్తామని నిర్లక్ష్యపు సమాధానం తో దాటవేశారు. ఈ ప్రక్రియని చూస్తే తహసీల్దార్ తీరు పట్ల అనుమానాలు రేకేతిస్తున్నాయి. ఇప్పటికైనా తహసీల్దార్ ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకొని, అట్టి అక్రమ నిర్మాణాలు కూల్చి వేసి వారిపై కేసులు నమోదు చేసి ప్రభుత్వ భూములను కాపాడాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

## రాయలసీమ సంగీత నృత్యోత్సవం పోస్టర్ విడుదల




**ప్రొద్దుటూరు, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** శ్రీ నటరాజ కళాక్షేత్రం ఆధ్వర్యంలో జనవరి 11, 12, 13 తేదీల్లో నిర్వహించనున్న రాయలసీమ సంగీత నృత్యోత్సవం పోస్టర్ ను బుధవారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో రాయలసీమ సంగీత నృత్యోత్సవం నిర్వహించడం అభినందనీయమన్నారు. కళలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. నటరాజ కళాక్షేత్రం నాట్య గురువు నాట్యవిశారద మోహిద్దీనాఖాన్ మాట్లాడుతూ శ్రీకృష్ణ గీతాశ్రమంలో 11నుంచి 13వరకు రోజు ఉదయం 9గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఈ వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా కేంద్ర సంగీత నాటక అకాడమి రాష్ట్రపతి అవార్డు గ్రహీత డాక్టర్ వేదాంతం రాధేశ్యాం, కేంద్ర సాంస్కృతిక శాఖ సభ్యుడు డాక్టర్ వేదాంతం రామలింగశాస్త్రి, ఎస్వీ సంగీత నృత్య కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ జమునారాణి, నాట్య కళాప్రపూర్ణ డాక్టర్ కాజా వెంకట సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొంటారన్నారు. ఈ వేడుకల్లో పాల్గొనాలని కోరారు.

## ద్విచక్ర వాహనలు ఢీ కొని వ్యక్తి మృతి



**వేములవాడ, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** వేములవాడ డివిజన్ లో రుద్రంగి మండల కేంద్రంలోని బస్టాండ్ ముందు రెండు ద్విచక్ర వాహనలు ఢీకొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు పోలీసులు వెంటనే స్పందించి గాయాలపాలైన వ్యక్తులను అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు. ఎక్సెల్ బండిపై ఉన్న కంటే రాములుకు తీవ్రగాయాలు కావడంతో రక్తస్రావం ఎక్కువ అయి మార్గమధ్యంలో మృతి చెందాడు. స్ప్లెండర్ ప్లస్ బైక్ పై ఉన్న గడ్డం సంజయ్ అనే వ్యక్తికి తీవ్రగాయాలు కాగా ఏరియా ఆసుపత్రికి తరలించారు.కంటే రాములును బ్రతికించడానికి అంబులెన్స్ సిబ్బంది ఎంతగానో ప్రయత్నించారు. చివరికి ఆసుపత్రికి చేరకుండానే రాములు మృతి చెందాడు. ఈ సంఘటన పలువురి హృదయాలను కదిలించింది.

# అయ్యప్ప దేవాలయంలో వ్యాపారమా..?



- వెయ్యి రూపాయలు ఉండే పడిపూజకు 6,500ల పెంపు
- ఇక్కడ ఇరుముడి కట్టుకోవాలన్నా ఇచ్చుకోవాల్సిందే
- భారీ వసూళ్లు అరకొర వసతులు
- గురువాయురప్ప దేవాలయ కమిటీ తీరుపై భక్తుల ఆగ్రహం



**అంబర్‌పేట్, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** బాగ్ అంబర్ పేట్ గురు వాయురప్ప (అయ్యప్ప) దేవాలయంలో కనీస వసతులను కల్పించడంలో విఫలమైన దేవాలయ కమిటీ భక్తులు, అయ్యప్ప స్వాముల నుండి మాత్రం భారీగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ప్రస్తుతం అయ్యప్ప సీజన్‌లో ప్రతిరోజు ఈ దేవాలయానికి నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వందలాదిమంది అయ్యప్ప స్వాములు వస్తున్నారు. భారీగా తరలివస్తున్న అయ్యప్ప స్వాములకు కనీస సౌకర్యాలను గురువాయురప్ప శ్రీ కృష్ణ మందిరం ట్రస్ట్ కల్పించడం లేదు. ఈ క్రమంలోనే అయ్యప్ప స్వాములు దేవాలయంలో స్వామి మాల వేసుకోవడానికి, ఇరుముడి కట్టుకోవడానికి దేవాలయ కమిటీ భారీగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. మాల వేసుకోవడానికి రూ.60, ఇక్కడ ఇరుముడి కట్టుకోవడానికి రూ.100 దేవాలయ కమిటీ వసూలు చేస్తుంది. దేవాలయంలో ఉచితంగా స్వాములు మాల వేసుకోవడానికి, ఇరుముడి కట్టుకోవడానికి అవకాశం కల్పించాల్సిన దేవాలయ కమిటీ,కేవలం దేవాలయంలో అరగంట కూర్చుని ఇరుముడి కట్టుకోవడానికి 100రూపాయలు బలవంతంగా వసూలు చేయడం పట్ల భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా ప్రతిరోజు రాత్రి 8గంటల ప్రాంతంలో భక్తులు దేవాలయంలో నిర్వహించే పడిపూజ కార్యక్రమానికి దేవాలయ కమిటీ రూ.6500 వసూలు చేస్తుందని, గతంలో ఇదే పడిపూజకు వెయ్యి రూపాయలు మాత్రమే తీసుకునే వారిని భక్తులు గుర్తు చేశారు. ప్రస్తుతం పడిపూజకు రూ.3000, దీపా స్థంభం కోసం రూ.1500, పార్కింగ్ స్థలం క్లీనింగ్ కోసం మరో రూ.2000లు మొత్తంగా రూ.6500లను కమిటీ వారు తమ వద్ద ముక్కు పిండి వసూలు చేస్తున్నారని అయ్యప్ప భక్తులు ఆరోపిస్తున్నారు. తమ వద్ద పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేస్తున్న దేవాలయ కమిటీ వారు కేవలం నూనె, కర్పూరం, వత్తులు మాత్రమే ఇస్తున్నారని, పూలు, పండ్లు, ఇతర పూజ సామాగ్రి తాము డబ్బులు పెట్టి బయట నుంచి కొనుక్కురావాల్సి వస్తుందని వారు పేర్కొంటున్నారు. అలాగే పడిపూజ చేసే వారి నుండి దేవాలయంలో పనిచేసే సిబ్బంది అదనంగా క్లీనింగ్ కోసమంటూ మరో వెయ్యి రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని స్వాములు ఆరోపిస్తున్నారు. ఈ అయ్యప్ప దేవాలయంలో జరిగే పూజాది కార్యక్రమాలకు, స్వాములు ఇరుముడి కట్టుకున్నందుకు పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేస్తున్న దేవాలయ కమిటీ వారు భక్తులకు కావలసిన సౌకర్యాలను మాత్రం కల్పించడం లేదని వారు ఆరోపిస్తున్నారు. కనీసం పార్కింగ్ స్థలంలో తగినన్ని లైట్లను కూడా ఏర్పాటు చేయలేదని, దీంతో రాత్రి వేళ మసక మసక చీకట్లోనే అయ్యప్ప స్వాములు అల్పాహారం తీసుకోవాల్సి వస్తుందని భక్తుల ఆరోపిస్తున్నారు. ఈ విషయమై దేవాలయ కమిటీ మెంబర్లను ఎవరైనా ప్రశ్నిస్తే వారు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని, దేవాలయంలో సమస్యలను పట్టించుకోవడం లేదని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ప్రస్తుతం శబరిమల వెళ్తున్న అయ్యప్ప స్వాములు దేవాలయంలో ఇరుముడి కట్టుకునే సమయంలో, వారితో పాటు వారి కుటుంబ సభ్యులు, బంధువులు కూడా వస్తున్నారని వారు తెలిపారు. ఇరుముడి కట్టుకున్న తర్వాత స్వాముల కుటుంబ సభ్యులు దేవాలయ పార్కింగ్ స్థలంలో భోజనాలు చేస్తున్నారని వారు తెలిపారు. అయితే వారు తాగడానికి కనీసం నీటి సౌకర్యం కూడా దేవాలయ కమిటీ ఏర్పాటు చేయలేదని, దీంతో బయట నుంచి నీళ్లను కొనుక్కొచ్చి తాగాల్సిన దుస్థితి ఏర్పడిందని భక్తులు గుర్తు చేశారు. ఇప్పటికైనారాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులు స్పందించి గురువాయురప్ప దేవాలయంలో జరుగుతున్న అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించి భక్తులకు న్యాయం జరిగేలా చూడాలని పలువురు విజ్ఞప్తి చేశారు.

## మట్టి తవ్వకాలపై అధికారుల సర్వే

**మట్టి తవ్వకాలు జరిపిన వారిపై కఠిన చర్యలు తప్పవు**

నిఘా ఎఫెక్ట్..



**ఘట్‌కేసర్, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు జరిపిన వారిపై చట్ట పరమైనటువంటి కఠిన చర్యలు తీసుకుంటామని మైనింగ్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ నాగమణి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డు, యంనంపేట గ్రామ పరిధిలోని 90 సర్వే నెంబర్లలో మాకు అన్ని అనుమతులు ఉన్నాయి, అని వేల లారీ ట్రిప్పుల మట్టిని అక్రమంగా అమ్ముకున్న వారిపై మైనింగ్ అధికారులు కొరడా జులిపించారు. అక్రమంగా తవ్విన మట్టి లోతును బుధవారం పరిశీలించి పంచనామా చేశారు. పరిశీలనలో లెక్కలు కట్టి వారికి జరిమానా విధిస్తామని మైనింగ్ ఆర్ ఐ నాగమణి తెలిపారు. వీరితోపాటు ఘట్కేసర్ మండల కార్యాలయం నుండి ఆర్ ఐ సాయిరాం ఉన్నారు. ఇట్టి విషయమై మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డిని అడిగితే వారికి అన్ని అనుమతులు ఉన్నాయని వారి పక్షాన హితవు పలికారు. మరి అన్ని అనుమతులు ఉన్న తర్వాత మైనింగ్ అధికారులు ఎందుకు వారిపైన చర్యలు తీసుకుంటున్నారు. దీనికి సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని స్థానిక ప్రజాప్రతినిధులు కమిషనర్ ను ప్రశ్నించారు. ఈ పంచనామా కార్యక్రమంలో యంనంపేట గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యల నివారణపై జిల్లా ఎస్పీ దృష్టి

**బాసర గోదావరిని పరిశీలించిన జిల్లా ఎస్పీ జానకి షర్మిల**



**లోకేశ్వరం, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** భారత దేశంలో ప్రసిద్ధిగాంచిన బాసర పుణ్యక్షేత్రంలో గల గోదావరి నదిలో తరచు ఆత్మహత్యలు జరగటంతో నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిలను కదిలించాయి. దీంతో బుధవారం బైంసా ఎ ఎస్పీ అవినాష్ కుమార్, ముధోల్ సిఐ మల్లేష్, బాసర ఎస్ఐ గణేష్ తో కలిసి బాసర గోదావరి బ్రిడ్జి, స్నానపు ఘాట్లను పరిశీలించారు. వివిధ కారణాలతో కొంతమంది గోదావరిలో దూకి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. బ్రిడ్జి సైడ్ వాల్ ఎత్తుగా లేక పోవడంతో గోదావరి నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో ఎస్పీ బ్రిడ్జి సైడ్ వాల్ కు ఇనుప కంచె ఎత్తుగా బిగించాలని నిర్ణయించారు. అయితే ఈ బ్రిడ్జి నిజామాబాద్, నిర్మల్ జిల్లాకు పరిధిలో ఉండటంతో నిజామాబాద్ పోలిస్ కమిషనర్ సమన్వయంతో ఇరుపక్కల బ్రిడ్జికి ఇనుప కంచె ఏర్పాటు చేస్తామని ఎస్పీ ప్రకటించారు. ఈ సందర్భంగా ఎస్పీ విలేకరులతో మాట్లాడారు. ఆత్మహత్యలను నివారించడానికి తీసుకోవలసిన చర్యల గురించి ఎస్పి పోలీసులతో సమీక్షించారు. అలాగే బ్రిడ్జి దగ్గర, స్నానపు ఘాట్లు వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని నిరంతరం పర్యవేక్షించడానికి బాసర పోలీస్ స్టేషన్ కు అనుసంధానం చేస్తామని ఎస్పీ పేర్కొన్నారు. గోదావరి బ్రిడ్జి వద్ద, స్నానపు ఘాట్లుల వద్ద మహిళా కానిస్టేబుళ్ళను నియమిస్తామన్నారు. నిరంతరం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించనున్నారని తెలిపారు. ఆత్మహత్యలు నివారణకు పోలిస్ శాఖ అన్ని చర్యలు తీసుకుంటుందని ఎస్పీ పేర్కొన్నారు.ఏదేఏమైనా ఆత్మహత్యల నివారణకు ఎస్పీ ప్రత్యేక చర్యలు తీసుకోవడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మినీ డైయిరీలకు గేదెల పంపిణీ ఎప్పుడు..?

- 2018లో 175 మినీ డైయిరీ యూనిట్లు మంజూరు
- బ్యాంకుల సాకుతో కాలయాపన తగదు
- లోకల్ గేదెలను మాత్రమే పంపిణీ చేయాలి
- డిబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ డిమాండ్



**హన్మకొండ, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరైన మినీ డెయిరీ పాడి గేదెల యూనిట్ లబ్ధిదారులకు వెంటనే గ్రౌండింగ్ చేసి రెండవ విడత పాడి గేదెలను అందించాలని దళిత బహుజన ఫ్రంట్ డిబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ డిమాండ్ చేశారు.ఈ మేరకు బుధవారం హనుమకొండ ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటయ్య కు లబ్ధిదారులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాదాసి సురేష్ మాట్లాడుతూ ఆత్మకూర్, దామెర మండలాలలో 2018 సంవత్సరంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రూపాయలు నాలుగు లక్షల వ్యయంతో నాలుగు పాడి గేదెల కల్గిన 175 మినీ డైరీ యూనిట్లు మంజూరయ్యాయని వీటిని గ్రౌండింగ్ చేయడంలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తూ కొంతమందికి మాత్రమే మొదటి విడతగా హర్యానా రాష్ట్రానికి చెందిన నాసిరకం రెండు గేదెలను మాత్రమే పంపిణీ చేసి రెండవ విడత రెండు పాడిగేదెలను పంపిణీ చేయకుండా, బ్యాంకులు నిరాకరిస్తున్నారు అన్న సాకుతో చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు.ఇప్పటికైనా పథకాన్ని వెంటనే గ్రౌండింగ్ చేసి లబ్ధిదారులకు నాణ్యమైన లోకల్ పాడి గేదెలను మాత్రమే పంపిణీ చేయాలని 2024-25 సంవత్సరం వార్షిక ప్రణాళిక ప్రకటించి బ్యాంకులతో సంబంధం లేకుండా పూర్తిగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారానే కొత్త లబ్ధిదారులకు రుణాలను అందించాలని కోరారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటయ్య మాట్లాడుతూ సమస్యను పరిష్కరించి లబ్ధిదారులకు పాడి గేదెలను అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డిబీఎఫ్ నాయకులు గిన్నారపు మైబు,మాదాసి స్వామి, గిన్నారపు రాజు, మాదాసి రాజేష్ తో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.



ప్రపంచ మానవ హక్కుల వేదిక మల్కాజ్గిరి మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధిగా ముక్కర్ల అనూషను నియమించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు నలమాస శ్రీధర్ గౌడ్ అనూష కు నియామక పత్రాన్ని అందజేశారు.

*– హైదరాబాద్, డిసెంబర్ 18 (నిఘా న్యూస్)*


## మహిళ ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్



**లోకేశ్వరం, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** నర్సాపూర్ జి మండలం కేంద్రం లో ఓ వివాహిత మహిళ ఆత్మహత్య చేసుకోవడానికి చెరువులో ఆమె దూకుతుండగా ఇద్దరు వ్యక్తులు గమనించి అక్కడే ఉన్న రవి అనే వ్యక్తి నర్సాపూర్ జి పోలీస్ స్టేషన్ కి చెందిన కానిస్టేబుల్ చౌహాన్ కృష్ణ కి ఫోన్ చేశాడు, నైట్ డ్యూటీ చేసి విశ్రాంతిలో ఉన్నా,రవి అతనికి ఫోన్ చేయగా చౌహాన్ కృష్ణ వెంటనే స్పందించి డ్యూటీలో లేకపోయినా కేవలం మానవత్వం దృపంతో జాబిర్ అనే వ్యక్తిని తీసుకొని చెరువు దగ్గరికి వెళ్లారు,చెరువు దగ్గరికి వెళ్లిచూడగానే మమత అనేమహిళ మరణించినట్టే బొర్లపడి ఉంది ఆమెని గమనిస్తుండగా ఒక నీటి బుడగ పైకి రావడంతో కానిస్టేబుల్ ఏ మాత్రం ఆలోచించకుండా,అతని ప్రాణాల సైతం లెక్కచేయకుండా వెంటనే చెరువులోకి దిగి ఆమెను బయటకు తీశారు, మహిళను బయటకు తీయగా ఆమె ముక్కు నుంచి శ్వాస వచ్చినట్టు కూడా తెలుస్తలేదు. అయినా సరే ఆమెను బ్రతికించే ప్రయత్నం చేద్దాం అనే ఆలోచనతో ఆమెను సిపిఆర్ చేస్తుండగా మహిళా నోటి నుండి ముక్కు నుండి నీరు బయటికి రావడంతో నాలుక ఒకసారిగా కదిలింది. దాన్ని గమనించిన వెంటనే ప్రాణం ఉందని ఆలోచన రావడంతో వెంటనే సిపిఆర్ చేసి 99 శాతం ప్రాణం కోల్పోయిన ఆమెను ప్రాణం తిరిగి వచ్చేలా చేశారు,వెంటనే 108 అంబులెన్స్ కి ఫోన్ చేశారు. చెరువుకి వెళ్లడానికి దారి సరిగ్గా లేకపోవడంతో ఆమెను కానిస్టేబుల్ తన భుజాలపై ఎత్తుకొని మెరుగైన వైద్యం కోసం నిర్మల్ జిల్లాలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## ఆగి ఉన్న కారుపై దుండగుల దాడి

**మహిళల మెడలో నుండి బంగారం అపహరణ**



**పెబ్బేరు, డిసెంబర్ 18 (నిఘా న్యూస్):** వనపర్తి జిల్లా పెబ్బేరు శివారులోని పాలిటెక్నిక్ కళాశాల ఎదురుగా ఉన్న మూత్రశాలల వద్ద ఆగి ఉన్న కారుపై గుర్తుతెలియని దుండగులు కత్తులు,రాళ్లతో దాడి చేసి 14 తులాల బంగారం చోరీ చేసి దారి దోపిడీకి పాల్పడ్డారు.స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కూజన్ కొత్తూరు గ్రామానికి చెందిన 3 కుటుంబాలకు చెందిన 8 మంది తిరుపతి, అరుణాచలం తదితర తీర్థయాత్రలకు వెళ్లి తిరిగివస్తున్నారు. ప్రయాణం చేసి అలసిపోగా నిద్రపోదామని పెబ్బేరు శివారులోని పాలిటెక్నిక్ కళాశాల ఎదురుగా ఉన్న భారీ వాహనాలు నిలిపే స్థలంలో కారుని ఆపారు.అర్ధరాత్రి సమయంలో కొందరు దుండగులు అకస్మాత్తుగా కత్తులు,రాళ్లతో దాడి చేసి కారులో ఉన్న 8 మంది వద్ద 14 తులాల బంగారం చోరీ చేశారు.వెహికిల్ టాప్ పైన ఉన్న బ్యాగులను ఎత్తుకెళ్లారు. బండిలో ఉన్న మగవారు దుండగులపై ప్రతి దాడి చేయగా వారు రాళ్ళతో దాడిచేశారు.తెల్లవారుజామున 3:30 గంటలకు ఘటన జరిగింది. వెంటనే బాధితులు 100 కు డయల్ చేయగా స్పందించిన పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు.ముగ్గురు తీవ్రంగా గాయపడగా మహిళలకు మెడలపై గాట్లు పడి స్వల్పంగా గాయపడ్డారు.క్షతగాత్రులను 108 వాహనంలో వనపర్తి జిల్లా ఆసుపత్రికి తరలించారు.ఘటనా స్థలాన్ని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పరిశీలించారు.వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వర్ రావు, సీఐ రాంబాబు,ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డిలు ఘటనా స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు.క్లూస్ టీమ్ వారు రక్తపు మరకలు,వేలిముద్రలు వంటి వివరాలను సేకరించారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com